ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY






గురువారం 5 మార్చి 2026 | Thursday 5 march 2026 | హైదరాబాద్ | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 27 సంచిక: 300 | Vol.No 27 Issue No .300 | Hyderabad | www.visionandhra.in


# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

- త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష





హైదరాబాద్,మార్చి4 : సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో మిగతా 2లో..

# కేంద్ర జాబితాలో లేని 40 బిసి కులాలు

- జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి,
- సిఎస్‌ను కోరిన తెలంగాణ బిసి కమిషన్

హైదరాబాద్,మార్చి4 : తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం మిగతా 2లో..




# భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

- విమానాశ్రయంలో స్టబ్‌కు ఘనంగా స్వాగతం



న్యూఢిల్లీ,మార్చి4 : ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత్ విచ్చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మిగతా 2లో..

# అన్ని ప్రాంతాల్లో మక్కల కోనుగోళ్లు

- పంటలు పండించినా కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన
- మాజీమంత్రి హరీష్ రావు



సిద్దిపేట,మార్చి4 : తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పడం లేదని అన్నారు. షాపుల్లో ఇవ్వాల్సిన యూరియా యాపుల్లో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన రేవంత్ సర్కార్ మిగతా 2లో..

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

- 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ
- ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



హైదరాబాద్,మార్చి4 :రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 మిగతా 2లో..

# హర్ముజ్ జలసంధిలో సడలింపులు

- చైనా చమురు నౌకలకు ఇరాన్ అనుమతి




టెహ్రాన్,మార్చి4 : ఇజ్రాయెల్, అమెరికా దాడులతో ఇరాన్ లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, పొరుగుదేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన దాడులు చేస్తున్నది. ఈ దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్.. ఇందన సరఫరాలో ప్రపంచ జీవనాడి అయిన హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే చమురు నౌకలను పేల్చివేస్తామని హెచ్చరికలు కూడా చేసింది. కొన్ని మిగతా 2లో..

# ఐటి కంపెనీలపై గత వైసిపి ప్రభుత్వం కక్ష

- అనుమతులున్నా వెనక్కి పోయిన పలు కంపెనీలు
- తిరిగి వారితో చర్చించి వెనక్కి రప్పిస్తున్నాం
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



అమరావతి,మార్చి4 : రాష్ట్రంలోని ఐటీ కంపెనీలపై గత వైసీపీ ప్రభుత్వం యుద్ధం చేసిందని.. అందువల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. 2014 - 19 మధ్య ఏపీకి వచ్చిన కంపెనీలు వెనక్కి వెళ్లి పోయాయన్నారు. బుధవారం అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగతా 2లో..

# మండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ వ్యవహారం

- మంత్రి అచ్చన్న క్రిస్టియన్ వ్యాఖ్యలపై మండిపడ్డ వైసిపి
- స్పీకర్ పోడియం వద్ద ఆందోళనకు దిగిన వైసిపి సభ్యులు
- అచ్చన్న క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- స్పీకర్ మోషేన్ రాజుకు మంత్రి అచ్చన్న క్షమాపణలు
- గందరగోళం మధ్య వాయిదా..తిరిగి నేటికి సభ వాయిదా



అమరావతి,మార్చి4 :ఏపీ శాసనమండలిలోగందరగోళ పరిస్థితి నెలకొనడంతో చైర్మన్ మోషేన్ రాజు సభను గురువారానికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై తీవ్ర వాదోపవాదాలు నెలకొన్నాయి. ఈక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. చైర్మన్ పోడియం ఎక్కి నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. అంతకముందు.. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో రగడ చోటుచేసుకుంది. మాజీ సీఎం జగన్‌ను క్రిస్టియన్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు ఆందోళకు దిగారు. దీంతో సభను ఒకసారి వాయిదా వేశారు చైర్మన్. మిగతా 2లో..

# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

- కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక
- ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
- విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినయోగం
- మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్
- పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు
- పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు
- చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- 20లక్షల ఉద్యోగాల కల్పన హామీ దిశగా ప్రణాళిక
- 30,500కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం
- ఇప్పటివరకూ 6,28,327 మందికి ఉద్యోగాలు
- టూరిజం అభివృద్ధితో ఉద్యోగాల కల్పనకు కృషి
- రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన



- విశాఖలో ఐటి కంపెనీలు స్థాపన జరుగుతున్నాయి
- అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు

అమరావతి,మార్చి4 : కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికీ రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. పీపీపీ మిగతా 2లో..

## ఐటి కంపెనీలపై గత వైసిపి ప్రభుత్వం కక్ష

ఫార్చ్యూన్ 500లోని ఒక కంపెనీని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తే.. వారిని సైతం వెళ్లగొట్టిందంటూ వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టెర్రరిజం మాదిరిగా వ్యవహరించి కంపెనీలను పంపించారంటూ ఆ పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. సదరు కంపెనీలతో మాట్లాడితే గత అనుభవాలను చెప్పి.. వారు ఆందోళన వెలిబుచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వారిని ఒప్పించి కంపెనీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. 8 రకాల పాలసీలు తీసుకు వచ్చి కంపెనీలకు మార్గం సుగమం చేశామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సభలో లేకుండా బయట ఏదేదో ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. నానో కంపెనీ ఏర్పాటుపై పశ్చిమ బెంగాల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన జరిగితే.. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్న గుజరాత్‌కు ఆ సంస్థను ఆహ్వానించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రస్తావించారు. తద్వారా గుజరాత్‌లో ఆ పరిశ్రమ ఏర్పాటైందన్నారు. దీంతో గుజరాత్‌లో ఆ సంస్థ ఆర్థిక కార్యకలాపాలు జోరందుకున్నాయని వివరించారు. ఇదే అంశాన్ని తాము స్ఫూర్తిగా తీసుకున్నామని పేర్కొన్నారు. వివిధ సంస్థలకు రూపాయికి భూములు ఇవ్వడంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తూర్పారబట్టారు.

## కేంద్ర జాబితాలో లేని 40 బిసి కులాలు

ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

## భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

ఆధ్వర్యంలోని బృందం ఘన స్వాగతం పలికింది. గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. స్టబ్‌తోపాటు ఫిన్‌లాండ్‌కు చెందిన పలువురు కీలక నేతలు, అధికారులు కూడా ఇండియా చేరుకున్నారు. స్టబ్ తన పర్యటన సందర్భంగా ఇండియాతో కీలక ఒప్పందాలు చేసుకుంటారు. ఈ మేరకు అనేక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపారం, వాణిజ్యం, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాల్లో ఒప్పందాలు జరుగుతాయి. స్టబ్స్.. ఈ చర్చల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కూడా సమావేశమవుతారు. స్టబ్స్ ఇండియాలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. స్టబ్స్‌కు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్టబ్స్ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఉపయోగపడుతుందని, గురువారం ఆయనను కలుసుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. భారత పర్యటనపై స్టబ్ కూడా ప్రత్యేకంగా స్పందించారు. భారత పర్యటనపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలుసుకోబోతున్నట్లు వెల్లడించారు. గురువారం సాయంత్రం మీడియాతో మోదీ, స్టబ్ మాట్లాడుతారు. ఫిన్‌లాండ్ ప్రధాని పె÷–టటెరి ఒర్పో ఇటీవలే ఇండియాలో పర్యటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇక.. ఇండియా, ఫిన్‌లాండ్ మధ్య చాలాకాలంగా స్నేహపూర్వక సంబంధాలున్నాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.


## అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోళ్లు

విఫలమయ్యిందని అన్నారు. కోతల దశకు వచ్చినా పంట పెట్టుబడి సాయం ఇవ్వలేని దుస్థితికి చేరిందని పేర్కొన్నారు. కనీసం పండించిన పంటైనా అమ్ముకుందా మంటే కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ అదే నిర్లక్ష్యం, వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, ఆరేపల్లి (అక్కెనపల్లి) గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో మక్క సాగు చేస్తున్న రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని అన్నారు. అనేక జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, అసలు ఏర్పాటు చేయక పోవడం, చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా సదుపాయాల లేమి వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయని హరీష్‌రావు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించి మక్కలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷–లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ÷క్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ÷ళి 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

## హార్ముజ్ జలసంధిలో సడలింపులు




నౌకలపై దాడులు కూడా చేసింది. దాంతో హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణ అనుమతి కోసం భారీ సంఖ్యలో చమురు నౌకలు వేచి ఉన్నాయి. ఈ క్రమంలో చైనా చమురు నౌకలకు మాత్రం జలసంధి గుండా వెళ్లేందుకు ఇరాన్ అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. మధ్యప్రాచ్యంలో యుద్ధం మొదలైనప్పటి నుంచి చైనా.. ఇరాన్‌పట్ల సానుభూతి చూపుతుండటంతో అందుకు ప్రతిఫలంగా ఇరాన్ చైనా నౌకలకు అనుమతి ఇచ్చిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాగా ప్రపంచ దేశాల నడుమ చమురు సరఫరాకు హార్ముజ్ జలసంధి కీలకం. ఈ జలసంధి పర్షియన్ గల్ఫ్ తీరాలను ఓపెన్ సముద్రంతో కలిపే కీలక చోక్ పాయింట్. ఈ జలసంధిని మూసివేయడం వల్ల గ్లోబల్ సప్లయ్ చైన్‌కు విఘాతం కలుగుతుంది.

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గం లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు. విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌తో దూకుడు.. 15 రంగాల్లో 613 ఒప్పందాలు తద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 16.13 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటి వరకు 20 నెలల్లో 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశం జరిగిది. అందులో మొత్తం 237 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఎస్ఐపీబీ ఆమోదంతో 8,54,817 ఉద్యోగాలు వస్తున్నాయి. 77,469 మంది నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్‌తోపాటు వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్. అలాగే రాష్ట్రానికి ఎల్జీ, ఐబీఎం, కాగ్నిజెంట్, సిఫీ, బీపీసీఎల్, టాటా పవర్, రెన్యూ పవర్, తాజ్, ఐటీసీ, రిలయన్స్, రేమాండ్ వంటి బడా సంస్థలు వస్తున్నాయి. 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం 6,28,347 ఉద్యోగాలు సాకారమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 ద్వారా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి 3 ఎకనామిక్ రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి చేస్తున్నాం. 2047 నాటికి విశాఖ రీజియన్‌లో 800 బిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రంగం అభివృద్ధికి మాస్టర్ ఎ÷–లాన్‌కు రూపకల్పన చేశాం. ఐటీ, జీసీసీ, డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం. క్వాంటం సిటీగా అమరావతి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్టికల్చర్ ప్రాధాన్యం. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ ? అనకాపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్. నెల్లూరులో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ రి÷నైరీ.. సీమలో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నాం. అతిథి దేవోభవ అనేది మన విధానం. ఆత్మీయత పంచడంలో మనల్ని మించిన వారు లేరు. టూరిజం కేవలం ఆదాయ వనరు కాదు. తెలుగు నేల సంస్కృతి, సంప్రదాయాలను దశదిశలా చాటే వేదిక. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించాం. క్యాపిటల్ సబ్సిడీ, రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులు, పారదర్శక భూ కేటాయింపులు వంటి చేశాం. హోటళ్లు, రిసార్టులు, టెంట్ సిటీలు, థీమ్ పార్కులు మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు వచ్చాయి. దీంతోపాటు పర్యాటక ఉపాధి, కారవాన్, హోమ్‌స్టే, బి అండ్ బి విధానాలు.. అడ్వెంచర్ స్పోర్ట్స్ మార్గదర్శకాలను రూపొందించాం. టెంపుల్ టూరిజానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం అని అన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో టూరిజం రంగంలో 102 ఓనీజల ద్వారా రూ.18,448 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 3,06,648 ఉద్యోగాలను రాబోతున్నాయి. ఎనిమిది ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్రం రూ.428 కోట్ల మేర నిధులను గ్రాంట్‌ను అందించింది. రూ.98 కోట్లతో సూర్యలంక బీచ్, రూ.94 కోట్లతో అఖండ గోదావరి, రూ.78 కోట్లతో గండికోట గార్జ్, రూ.54 కోట్లతో సింహాచలం ఖళీంఊ÷ూంఆ ప్రాజెక్ట్, రూ.30 కోట్లతో బొర్రా గుహలు, రూ.25 కోట్లతో అహోబిలం, రూ.25 కోట్లతో నాగార్జునసాగర్ బౌద్ధ సర్క్యూట్ చేపట్టాం అని చంద్రబాబు తెలిపారు.

# మండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ వ్యవహారం


తిరిగి మొదలైన తర్వాత కూడా.. జగన్‌కు క్షమాపణ చెప్పాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'జగన్‌ను నేను క్రిస్టియన్ అని అన్నాను, ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని చెప్పమనండి అంటూ సవాల్ విసిరారు. 'టీవీలో చూసి ఉంటారు కదా జగన్... కాదని చెప్పమనండి' అని మంత్రి అన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కుటుంబంతో తిరుమల దర్శనానికి ఎందుకు రాలేదని నిలదీశారు. వైసీపీ సభ్యులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. దీంతో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి జగన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం తీవ్ర వివాదంగా మారి.. పాలక, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, విమర్శలు కొనసాగుతుండగా.. రచ్చకు దారితీసింది.. లడ్డూ అంశంపై చర్చ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మండలి చైర్మన్ మోషేన్ రాజు ఇద్దరు క్రిష్టియన్స్ అంటూ వ్యాఖ్యానించారు. అయితే, అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు చైర్మన్ మోషేన్‌రాజు.. తాను క్రిస్టియన్ కాదని చెప్పారు.. తాను హిందువునని తెలిపారు మండలి చైర్మన్.. అంతేకాదు.. తనను క్రిస్టియన్ గా మార్చాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాకుండా.. అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు.. దీంతో, శాసన మండలిలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.. ఈ సందర్భంగా మళ్లీ మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు.. తాను మండలి చైర్మన్ క్రిస్టియన్ అనుకున్నాను.. ఆయన తాను హిందువును అని చెప్పారు.. అందుకే నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకుంటున్నాను అన్నారు.. మండలి చైర్మన్ కు తప్పు అయ్యిందని ఒప్పుకుంటున్నా అన్నారు అయినా, మండలిలో మంటలు తగ్గలేదు..

మొత్తంగా క్రిస్టియన్స్ వ్యవహారంలో మండలిలో రచ్చగా రేపగా.. మంత్రి అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా.. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాసేపు శాసన మండలి వాయిదా పడింది.. ఈ సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రసంగించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రూ.320లకు కిలో ఆవు నెయ్యి ఎక్కడైనా దొరుకుతుందా?' అని ప్రశ్నించారు. వీళ్లు హిందువులు ఎలా అవుతారంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి అన్నారు. రూ.320లకు ఆవు నెయ్యి కొనాలని అడుగుతున్న వైసీపీ సభ్యులు.. ఎమ్మెల్సీలు ఎలా అయ్యారని నిలదీశారు. సోమువీర్రాజు మాట్లాడుతున్న సమయంలో పోడియం వద్ద వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో చైర్మన్ సభను గురువారానికి వాయిదా వేశారు.

## ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే లక్ష్యం

**- పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణపై లోకేశ్**

అమరావతి,మార్చి4 : ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ బుధవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025 సెప్టెంబర్ 27వ తేదీన అసెంబ్లీలో ఈ బిల్లు ఆమోదించి శాసనమండలికి పంపించామని ప్రస్తావించారు. అక్కడ బిల్లు ప్రవేశపెట్టలేదని... వంద రోజులు దాటడంతో మళ్లీ బిల్లు అసెంబ్లీకి వచ్చిందని చెప్పుకొచ్చారు. 1996లో చంద్రబాబు సీఎం అయ్యాక ఫ్యాక్షన్ రాజకీయాలపై యుద్ధం ప్రకటించారని గుర్తుచేశారు. 2004 తర్వాత దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 164మంది తెలుగుదేశం కార్యకర్తలను దారుణంగా చంపేశారని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను పరామర్శించి వెళ్లే లోపే మరో హత్య జరిగిన పరిస్థితి ఉండేదని తెలిపారు. ఈ హత్యలకు గురైన వారి పిల్లలను చదివించేందుకు ఎన్టీఆర్ స్కూల్లో ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆ పిల్లలు ఫ్యాక్షన్‌లోకి వెళ్లకుండా మంచి భవిష్యత్తు ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించిందని అన్నారు. 2019 నుంచి 2024 మధ్యలో కూడా ఇలాంటి హత్యలు చాలా జరిగాయని ప్రస్తావించారు. బీసీ వర్గానికి చెందిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12వ తేదీన దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన నిలబడ్డారని.. ప్రజల కోసం పోరాడారని కీర్తించారు. నడిరోడ్డుపై చంద్రయ్యను



గొంతు కోసి చంపారని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. 'జై జగన్' అంటే వదిలేస్తామని చెప్పినా చంద్రయ్య భయపడలేదన్నారు. వైసీపీ హయాంలో 'జై చంద్రబాబు, జై తెలుగుదేశం' అన్నందుకు ఆయనను చంపివేశారని ధ్వజమెత్తారు. చంద్రయ్య హత్య ఎలా జరిగిందో దేశం మొత్తం చూసిందని అన్నారు. చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వటం కోసం కూటమి పార్టీలు సమ్మతించాయని తెలిపారు. గతంలో శాసనసభలో ఈ బిల్లుకు ఆమోదం లభించినా.. శాసనమండలి దాన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. కనీసం బిల్లుని తిరస్కరించినా.. మనం అసెంబ్లీలో ఆమోదించుకునేవాళ్లమని తెలిపారు. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇచ్చే బిల్లును అసెంబ్లీలో ఆమోదించాలని, ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి... ఇలాంటి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి నారా లోకేశ్ కోరారు.

## ఊట్కూర్ లో ఆనందోత్సవాల మధ్య హోలీ




ఊట్కూర్, మార్చి 4 (విజన్ ఆంధ్ర) నారాయణపేటజిల్లాఊట్కూర్ మండల కేంద్రంలోని ఆయా కాలనీలలో బుధవారం హోలీ వేడుకలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం గ్రహణం నేపథ్యంలో హోలీ పండగ అంతంత మాత్రమే జరుపుకోగా బుధవారం మండలంలోని పులిమామిడి, త్రిప్రాస్ పల్లి, మల్లేపల్లి, ఎడవెల్లి, పగిడిమర్రి, బిజ్వార్ తదితర గ్రామాలతో పాటు ఊట్కూర్, పట్టణంలోనిపాతపేట, ఎల్బీనగర్, శ్రీరామ్ నగర్, ఈశ్వర మందిర్, కార్గిల్ చౌరస్తా, శివాజీనగర్ తదితర కాలనీలలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద తారతమ్య భేదాలు లేకుండా ఒకరిపై ఒకరు వివిధ రకాల రంగులు చల్లుకొని హోలీ వేడుకలు అత్యంత ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా చిన్నారులు యువకులు , మహిళలు ఆయా కాలనీలో డీజేలు ఏర్పాటు చేసుకుని రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు హోలీ సంబరాల్లో మునిగిపోయారు. హోలీ వేడుకల్లో భాగంగా పలువురు యువకులు ఇంటింటికి వెళ్లి రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఇంటిల్లిపాది వివిధ రకాల రంగులు చల్లుకొని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షించారు

# దక్షిణ మధ్య రైల్వే జీఎంతో మెదక్ ఎంపీ రఘునందన్ రావు భేటీ

## మెదక్ పార్లమెంట్ పరిధిలో రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులపై విస్తృత చర్చలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి, 4తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా పనులు తొందరగా నిర్వర్తించాలనిఉద్దేశంతోదక్షిణ మధ్య రైల్వే పనులు చురుకుగా సాగడం లేదని దక్షిణ మధ్య రైల్వే శాఖ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, తన నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న పలు రైల్వే అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ భేటీ సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో రైల్వే రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు వేగవంతం అయ్యే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పలు కీలక అంశాలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. తెల్లాపూర్ ఆర్.యు.బి పనులపై సమీక్ష నిర్వహించిన ఎంపీ ప్రధానంగా తెల్లాపూర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ (అర్.యు.బి) పనుల పురోగతిపై ఎంపీ ప్రత్యేకంగా చర్చించారు. పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రవాణా రద్దీని తగ్గించి, స్థానికులకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంలో ఈ ప్రాజెక్టు కీలకమని తెలిపారు. ఎంఎంటిఎస్ సేవల విస్తరణపై వినతిపత్రంప్రజల ప్రయాణ సౌకర్యాలను మరింత మెరుగుపర్చే దిశగా మల్టీ మెడల్ ట్రాన్స్ పోర్ట్ దిశగా (ఎంఎంటిఎస్) సేవలను విస్తరించాల్సిన అవసరాన్ని ఎంపీ స్పష్టం చేశారు. తెల్లాపూర్ నుండి ఈదుల నాగులపల్లి వరకుతెల్లాపూర్ నుండి ఇక్రిసాట్ వరకుఎంఎంటిఎస్ సేవలను విస్తరించడంతో పాటు రైళ్ల సంఖ్యను పెంచాలని వినతిపత్రంసమర్పించారు. ఈ విస్తరణతో ఐటీ, పరిశోధన సంస్థలు మరియు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత




మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈదుల నాగులపల్లి వద్ద రైల్వే టెర్మినల్ ప్రతిపాదన తోఈదుల నాగులపల్లి ప్రాంతంలో రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేయాలని కూడా ఎంపీ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని టెర్మినల్ ఏర్పాటు చేస్తే రైల్వే రవాణా సౌకర్యాలు విస్తరించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. తెల్లాపూర్ ఎంఐజి ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్తెల్లాపూర్ ఎంఐజి ప్రాంతం మధ్యలో ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి డీపీఆర్ (వివరమైన ప్రాజెక్టు నివేదిక)ను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని కోరారు. అక్కన్నపేటలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల గురించి ప్రస్తావిస్తూమెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద అజంతా ఎక్స్‌ప్రెస్ మరియు రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయం స్థానిక ప్రయాణికులకు ఎంతోఉపయుక్తమవుతుందనితెలిపారు. చిన్నకోడూరు, కొమురవెల్లి స్టేషన్లపై ఆవశ్యక చర్యలుసిద్దిపేట జిల్లాలో చిన్నకోడూరు వద్ద ఇటీవల మంజూరైన రైల్వే స్టేషన్ పనులను తక్షణమే ప్రారంభించాలని, అలాగే అన్ని పనులు పూర్తైన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను త్వరగా ప్రారంభించాలని ఎంపీ కోరారు. మెదక్ లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధి దిశగా కీలక ముందడుగు మెదక్ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన గౌరవ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో మంగళవారం రోజు జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో రైల్వే మౌలిక వసతుల విస్తరణ, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల, కొత్త రైలు సేవల ప్రారంభం, కొన్ని స్టేషన్ల అభివృద్ధి, ప్లాట్‌ఫారమ్‌ల పొడిగింపు, ఎలివేటర్లు " ఎస్కలేటర్ల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ప్రత్యేకంగా నియోజకవర్గంలోని ప్రధాన రైల్వే స్టేషన్లను మోడల్ స్టేషన్లుగా అభివృద్ధి చేయడం, ప్రయాణికుల భద్రత చర్యలు బలోపేతం చేయడం,రైల్వేఅండర్‌పాస్‌లు " ఓవర్‌బ్రిడ్జల నిర్మాణం వేగవంతం చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. జీఎం శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్పందిస్తూ, ప్రతిపాదనలు సానుకూలంగా పరిశీలించి దశలవారీగా అమలు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడైంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో రైల్వే రంగంలో మరింత పురోగతి సాధించేందుకు ఈభేటీకీలకంగామారనున్నదనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు.

# కార్పొరేటర్ సదుర్ల శేఖర్ కు ఘన సన్మానం

## నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### నాయీ మిత్ర మండలి జాతీయ కన్వీనర్ లయన్ అశ్విని చంద్రశేఖర్

మహబూబ్ నగర్ రూరల్ మార్చి 4 విజన్ ఆంధ్ర నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నాయీ మిత్ర మండలి జాతీయ కన్వీనర్ లయన్ అశ్విని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 36 వ డివిజన్ కార్పొరేటర్ గా విజయం సాధించిన సదుర్ల శేఖర్ కు నాయీ మిత్ర మండలి ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయీ మిత్ర మండలి జాతీయ కన్వీనర్ లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల చేయూత ను అందించాలన్నారు. ముఖ్యంగా నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ కు సత్వరమే పాలక కమిటీని నియమించి వృత్తి దారులకు ఆర్థిక సహకారం అందించాలన్నారు. అదేవిధంగా నామినేటెడ్ పోస్టుల నియామకాల్లో నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం



కల్పించాలని కోరారు. కార్పొరేటర్ సదుర్ల శేఖర్ మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ మిత్ర మండలి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఈర్లపల్లి అశోక్ కుమార్, సమన్వయ కర్త యం.వి.రమణ,ఉద్యోగుల ఆర్థిక సంఘం అధ్యక్షులు సదుర్ల ప్రసాద్ , విశ్రాంత యం ఆర్ ఓ ఎల్.గంగాధర్, విశ్రాంత ఏఈఓ , యం.కృష్ణయ్య, నాయీ యువత అధ్యక్షులు మణి పాల రాము, నాయకులు రాఘవేందర్, సుధాకర్, అశ్విని సతీశ్ కుమార్, పాతూరి రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ లో ఆనందోత్సవాల మధ్య హోలీ

ఊట్కూర్, మార్చి 4 (విజన్ ఆంధ్ర) నారాయణపేటజిల్లాఊట్కూర్ మండల కేంద్రంలోని ఆయా కాలనీలలో బుధవారం హోలీ వేడుకలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం గ్రహణం నేపథ్యంలో హోలీ పండగ అంతంత మాత్రమే జరుపుకోగా బుధవారం మండలంలోని పులిమామిడి, త్రిప్రాస్ పల్లి, మల్లేపల్లి, ఎడవెల్లి, పగిడిమర్రి, బిజ్వార్ తదితర గ్రామాలతో పాటు ఊట్కూర్, పట్టణంలోనిపాతపేట, ఎల్బీనగర్, శ్రీరామ్ నగర్, ఈశ్వర మందిర్, కార్గిల్ చౌరస్తా, శివాజీనగర్ తదితర కాలనీలలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద తారతమ్య భేదాలు లేకుండా ఒకరిపై ఒకరు వివిధ రకాల రంగులు చల్లుకొని హోలీ వేడుకలు అత్యంత ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా చిన్నారులు యువకులు , మహిళలు ఆయా కాలనీలో డీజేలు ఏర్పాటు చేసుకుని రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు హోలీ సంబరాల్లో మునిగిపోయారు. హోలీ వేడుకల్లో భాగంగా పలువురు



యువకులు ఇంటింటికి వెళ్లి రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఇంటిల్లిపాది వివిధ రకాల రంగులు చల్లుకొని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షించారు

# గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట మార్చి 04:(విజన్ ఆంధ్ర)గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. సర్పంచులకు ఈనెల 2 నుండి 7వ తేదీ వరకు 3వ విడత సూర్యాపేట,ఆత్మకూర్ ఎస్, మునగాల,చివ్వేంలపెన్‌పహాడ్ మండలాల సర్పంచులకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం, ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్క సర్పంచ్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని,




సాంకేతిక అంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తద్వారా ప్రజా సౌకర్యాలపై మరింత శ్రద్ధ పెట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, సర్పంచులు పాల్గొన్నారు.

# వంద శాతం ఫలితాలతో జిల్లాకు పేరు తీసుకురావాలి



గద్వాల :పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి సమావేశమై మంచి ఫలితాలు సాధించడానికి వివిధ అంశాలను తెలియజేస్తూ ప్రేరణ కలిగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పలువురు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని, ఇందులో మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా విద్యార్థులు ప్రణాళికతో చదవాలని సూచించారు. ప్రస్తుతం పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో ప్రతి రోజూ సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని చదువుపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. అన్ని సబ్జెక్టుల్లో మంచి ఫలితాలు సాధించాలంటే పాఠాలను అర్థం చేసుకుని చదవాలన్నారు. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పాత ప్రశ్నాపత్రాలను చదివి, వాటికి సమాధానాలను వ్రాయడం ద్వారా మంచి ప్రాక్టీస్ వస్తుందనన్నారు. పరీక్షల్లో చేతివ్రాత స్పష్టంగా ఉండేలా సాధన చేయాలని సూచించారు. క్లిష్టంగా అనిపించే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పదే పదే చదవడం మరియు వ్రాయడం ద్వారా ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని సూచించారు. వేసవికాలం మొదలు కావడంతో విద్యార్థులు ఎక్కువగా నీళ్లు తాగుతూ, మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి, ఆయా సబ్జెక్టుల ముఖ్యాంశాలను తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు వచ్చే మార్కులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ప్రణాళిక బద్ధంగా సాధన చేయించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నా పరీక్షలకు గైర్హాజరు కాకుండా ప్రతి పరీక్షకు హాజరు కావాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. తాను పదవ తరగతిలో ఎలా ప్రిపేర్ అయ్యారో, ప్రతి సబ్జెక్టును ఏ విధంగా చదివి మంచి ఫలితాలు సాధించారో ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో పంచుకున్నారు. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ స్వయంగా రాసిన "విజయోస్తు" లేఖలను పలువురు విద్యార్థులకు అందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఊట్కూర్, మార్చి 4 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం వివిధ వేషాధారణలో తోటి విద్యార్థులకు విద్యాబోధనలు చేపట్టి స్వయం పరిపాలనదినోత్సవంవేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకుని సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, అశోక్, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, చెన్నారెడ్డి, గ్రామ పెద్దలు యువకులు తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి బోధన తీరును పరిశీలించి అభినందించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం ఆర్.కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా మక్తల్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నర్సిములు హాజరై మాట్లాడుతూ ప్రాధాన్యతను, పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధించేందుకు మెలుకువలు విద్యా రుణాలు పొందే అవకాశాల గురించి వివరించారు. చక్కగా విద్యా బోధనలు చేపట్టిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. స్వపరిపాలన దినోత్సవం వేడుకల్లో భాగంగా కలెక్టర్ గా నాగేశ్వరి, డీఈవో గా ఆకాష్, ఎంఈవో గాపావని,హెచ్ఎం గా బి అనిత, ఉపాధ్యాయులుగా పవిత్ర కల్పన ,వైష్ణవి ,కావేరి ,నరేష్, నవదీప్, లక్ష్మి ,ప్రణీత, జస్వంత్ ,గణేష్, రాజేశ్వరి , మురళి, నవీన్, అర్చన, ఎస్ కల్పన, మైను వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్ పర్సన్ పద్మమ్మ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం మహేష్ కుమార్, రమేష్ ,గోపాల్ ,నాగరాజు, గజలప్ప, మనోహర్, హర్షద్ ,నరేష్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు

## ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య

నారాయణపేట మార్చ్ 4 (విజన్ ఆంధ్ర) జిల్లాలో మైనర్‌లు వాహనాలు నడపడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ ట్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు లేదా నాలుగు చక్రాల వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్‌లు వాహనాలు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే వాహన యజమానికి భారీ జరిమానా విధించబడుతుంది. సంబంధిత తల్లిదండ్రులు/గార్డియన్లపై కేసులు నమోదు చేయబడతాయి. వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మైనర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ పొందడంపై నిర్దిష్ట కాలం పాటు అనర్హత విధించబడుతుంది. యువత తాత్కాలిక ఉత్సాహంతో, సరైన అనుభవం లేకుండా వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్ లో రాష్ గా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు



సంభవించే ప్రమాదం ఉందని ఎస్ఐ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించకూడదని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి తనిఖీలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణచైతన్య గ స్పష్టం చేశారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు



నారాయణపేట (ప్రతినిధి) మార్చ్ 4 (విజన్ ఆంధ్ర) హోలీ పండుగ సందర్భంగా బుధవారం ఇస్కాన్ (హరే రామ హరే కృష్ణ) పూజారి అడ్మిద్ నరసింహ దాస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ మర్యాదపూర్వకంగా కలసి, కలర్‌తో బొట్టు పెట్టి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను జరుపుకుంటామని హోలీ పండుగను శాంతి, సామరస్యాల ప్రతీకగా భావించి ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. సహజ సిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, రసాయనిక రంగులను దూరంగా ఉంచాలని తెలిపారు. పండుగ సందర్భంగా ఎవరూ అనవసరంగా ఇబ్బందులకు గురికాకుండా పరస్పర గౌరవంతో వ్యవహరించాలని కోరారు

# 6వ వార్డులో చెత్త తొలగించిన కౌన్సిలర్ సల్ల క్రిష్ణవేణి

బెల్లంపల్లి మార్చి 04 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో కొంతకాలంగా పేరుకుపోయిన చెత్తను తొలగించిన వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి రజిత వార్డులోని పలు వీధులు, ఖాళీ స్థలాలు, డ్రైనేజీల వద్ద చెత్త పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె వెంటనే స్పందించారు. మున్సిపల్ సిబ్బంది సహాయంతో చెత్తను ట్రాక్టర్ల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా



కౌన్సిలర్ కృష్ణవేణి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కాపాడడం తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. వార్డులో పారిశుద్ధ్యాన్ని కాపాడేందుకు తరచూ శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తామని, డ్రైనేజీ కాల్వలను కూడా శుభ్రపరచి దోమల వ్యాప్తిని నివారించే చర్యలు చేపడతామణి ఆమె అన్నారు..

# ఉల్లాసంగాజడ్జిలు,న్యాయవాదుల హోలీ సంబరాలు



నారాయణపేట (ప్రతినిధి) మార్చి 4 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు,సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయక్ , ఎ డీజే లకు శుభాకాంక్షలు తెలిపి రంగులు పోశారు.అలాగే జడ్జిలు న్యాయవాదులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం న్యాయవాదులు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచుకోన్నారు.అందరి జీవి తాల్లో వసంతం రావాలని ఆకాంక్షించారు.ఈ ఉత్సవా లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులంతా ఉత్సా హంగా పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య అధ్యక్ష పదవి ఉత్తర తెలంగాణ కి కేటాయించాలి

## 10 సంవత్సరాలు అధ్యక్ష పదవిని ఏలిన దక్షిణ ఆర్యవైశ్య సభ్యులు





జూలూరుపాడు మార్చి 5 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల ప్రక్రియ కొరకు హైదరాబాద్ కోర్టు పి. బాల గోపేంద్రనాథ్ ని అడ్వకేట్ కమిషనర్ గా నియమించారు. ఈ ఎన్నికల ప్రక్రియ కొరకు అడ్వకేట్ కమిషనర్ ఒక ప్రకటన ద్వారా సూచనలు అభ్యంతరాలు తమ తెలియవలసిందిగా కోరారు. 2015 వ సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఇప్పటి వరకు దక్షిణ తెలంగాణ వారు మాత్రమే ఉన్నారు. మహాసభ బైలా ప్రకారం జరిగే ఎన్నికలకు రొటేషన్ పద్ధతిలో ఉత్తర మరియు దక్షిణ తెలంగాణ వారికి కేటాయించాల్సి ఉంది. కాబట్టి ఈసారి ఉత్తర తెలంగాణకు కేటాయించవలసింది గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నాయకులు హైదరాబాద్ చింతలబస్తీ లోని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యాలయం లో అడ్వకేట్ కమిషనర్ కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాజీ ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్ ఖమ్మం పట్టణ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాసరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# తాడూర్ పీహెచ్‌సీనీ ఆకస్మిక తనిఖీ

## రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలి

## జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 4 తాడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ . ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించి, రోగులకు నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఔట్‌పేషెంట్ విభాగాన్ని సందర్శించి, రోగులతో నేరుగా మాట్లాడి చికిత్స విధానం, ఔషధాల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్త నమూనా పరీక్షల విభాగాన్ని పరిశీలించి, రోజుకు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తున్నారో, ఫలితాలు ఎంత సమయంలో అందిస్తున్నారో ఆరా తీశారు. పరీక్షల నిర్వహణలో ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలోని ప్రసూతి విభాగం, ఇంజెక్షన్ గది, ఔషధ నిల్వ గది తదితర విభాగాలను పర్యవేక్షించిన కలెక్టర్ రోగుల రికార్డులు, హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్యం అందించడమే ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్న ఆయన, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన బిప్రగతి ప్రణాళిక

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

## అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి




నారాయణపేట (ప్రతినిధి) మార్చి 4 (విజన్ ఆంధ్ర)జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారని, 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాలపై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణిందర్ రెడ్డి వివరించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు జరిగే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో శానిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు నిర్వహణపై కమిషనర్ చైర్మన్ వైస్ చైర్మన్, సర్పంచ్ ,కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. అలాగే ఫైల్స్ డిస్పోజల్ ఫైల్స్ క్లియరెన్స్ చేయాలన్నారు. మార్చ్ 16 నుండి 31 వరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలన్నారు. జూన్ 2 వరకు ఇందిరమ్మ గృహ ప్రవేశాలు పూర్తి చేయాల న్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ హౌస్ నిర్మించాల న్నారు. విద్యుత్ శాఖ వారు సోలార్ ఎనర్జీ కార్యాలయా లలో స్కూళ్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. పోలీసు రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్ కార్యక్రమాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ శాఖ వారు ఏప్రిల్ 20 నుండి 24 వరకు వారి కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ వారు నాలుగు మే నుండి 9 వరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇతర పనులను చూడాలన్నారు. సంక్షేమ శాఖ మహిళలు అంగన్వాడి తదితర కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ రెవిన్యూ శ్రీను జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పిరెడ్డిపల్లిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



నారాయణపేట మార్చి 4 (విజన్ ఆంధ్ర)నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామం వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పంచాయితీ పాలకవర్గం సర్పంచ్.పి.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు చర్యలుతీసుకుంటున్నారు.అందులో భాగంగా బుధవా రం ప్రభుత్వ పాఠశాల, గ్రామంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యను తీర్చుటకై గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డితో పాటు వార్డు మెంబర్లు రాజమూర్ అంజి,జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ గ్రామంలో పాడైపో యిన చేతిపంపులు, మోటార్ల ను మరమ్మతు చేయించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల లో ఉన్నటువంటి చేతిపంపు బోరు పాడవడం వల్ల అక్కడు న్న విద్యార్థులకు నీళ్ల ఇబ్బం ది ఉండడంవల్ల బోరు బాగు చేయించి సమస్య పరిష్క రించారు. ముఖ్యంగా గత కొన్ని నెలల నుండి ఏడవ వార్డులో నీటి సమస్య ప్రధానంగా ఉండడం వలన వార్డు మెంబర్ రాజమూరు అంజి గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి కృషితో నూతన కనెక్షన్ ఇప్పించి నేటి సరఫరా అయ్యేటట్టు చేయడం జరిగింది.ఏడవ వార్డు సభ్యు లు రాజమూర్ అంజి మాట్లా డుతూ తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకొరకై అహర్నిశలు పని చేస్తానని,వార్డు అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో ఎల్ల వేళల కృషి చేస్తానని, వార్డు లో నెలకొన్న వివిధ సమస్య లను ఒకొక్కటి పరిష్క రిస్తామని అన్నారు.అలాగే గ్రామంలో ఏ రకమైన సమ స్యలైనా సరే గ్రామ ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అప్పిరెడ్డిపల్లి గ్రామ అభి వృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బొంబాయి అంజిలమ్మ హనుమంతు,వార్డు సభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ అన్నారు.

# ఉర్దూ అకాడమీ వార్షిక క్యాలెండర్ న ఆవిష్కరించిన

## మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 4 విజన్ ఆంధ్ర తెలంగాణ ఉర్దూ అకాడమీ వార్షిక క్యాలెండర్ 2026 ను జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఆర్. ఇందిర బుధవారం ఆవిష్కరించారు .ఈ సందర్భంగా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్ని అధికారిక సెలవులు, ఐచ్ఛిక సెలవులను క్యాలెండర్లో చాలా మంచి పద్ధతిలో ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. దీని కోసం ఆమె తెలంగాణ ఉర్దూ అకాడమీని అభినందించారు. ఉర్దూ అకాడమీ లక్ష్యాలు మరియు లక్ష్యాలను వివరించిన వార్షిక క్యాలెండర్ 2026 ను ప్రచురించడం ద్వారా తెలంగాణ ఉర్దూ అకాడమీ ఒక ఘనతను సాధించిందని రాష్ట్ర కాంగ్రెస్ కన్వీనర్ యూసుఫ్ బిన్ నాసిర్ అన్నారు. అదనంగా, ఉర్దూ భాష మరియు సాహిత్య పరిరక్షణ, నెలవారీ ఖౌమి జబాన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డు, మక్దూం అవార్డు, కర్ణామా ఏ హయత్ అవార్డు, ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు, ఉత్తమ ఉర్దూ విద్యార్థి అవార్డు మరియు ఇతర ఉర్దూ ప్రచారం, అభివృద్ధి మరియు ప్రచారం కోసం తెలంగాణ ఉర్దూ అకాడమీ పథకాలను ఆయన ప్రస్తావించారు. ఉర్దూ అకాడమీ వార్షిక క్యాలెండర్ 2026ను ఉర్దూ మాట్లాడే ప్రతి ఒక్కరి ఇళ్లలో తప్పనిసరిగా ప్రదర్శించాలని, తద్వారా ఉర్దూ భాష యొక్క ప్రాముఖ్యత మరియు ఉపయోగాన్ని ప్రతిరోజూ క్యాలెండర్ చూడటం ద్వారా అభినందించవచ్చని యూసుఫ్ బిన్ నాసిర్ అన్నారు. ఉర్దూ అధికారి డాక్టర్ మునీబ్ ఆఫాఖ్, క్యాలెండర్లో ప్రచురించబడిన భవనాల గురించి మాట్లాడుతూ తెలంగాణ సెక్రటేరియట్, చార్మినార్, గోల్కొండ కోట, చౌమహల్లా ప్యాలెస్, ఫలక్నుమా ప్యాలెస్, తెలంగాణ అసెంబ్లీ, హైటెక్ సిటీ, తెలంగాణ హజ్ హౌస్, ప్రభుత్వ నిజామియా మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్, సాలార్ జంగ్ మ్యూజియం, ఫ్యూచర్ సిటీ మరియు అమర్వేర్ జ్యోతి, ప్రచురించబడిన క్యాలెండర్ యువతరం ఈ భవనాల చరిత్రతో పరిచయం పొందడానికి ఒక ముఖ్యమైన వనరుగా నిలుస్తుందని అన్నారు. డాక్టర్ మునీబ్ ఆఫాఖ్ ఉర్దూ పండితులను తమ ఇళ్లలో మరియు వారి పిల్లలను ఉర్దూ భాష వైపు ఆకర్షిందాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ హుస్సేన్ , షానవాజ్ బేగం పాల్గొన్నారు.

# లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 2025బి26 ఆర్థిక సంవత్సరానికి ప్రగతి పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 4జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో బుధవారం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్ కమిటీ (DCC) మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (DLRC) సమావేశంనిర్వహించబడింది. 2025–26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ 2025 త్రైమాసిక ప్రగతిపై జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయారిటీ సెక్టార్‌లో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. సరైన ప్రోత్సాహం లేక వ్యవసాయం వైపు దృష్టి సారించే వారి సంఖ్య తగ్గిపోతుందని, దేశానికి అన్నం పెట్టే రైతుల కోసం వ్యవసాయ రుణాల లక్ష్య సాధనలో బ్యాంకులు మరింత కృషి చేయాలని సూచించారు. రాబోయే రబీ సీజన్ దృష్ట్యా ప్రత్యేక రుణ మేళాలు, క్యాంపులు నిర్వహించి రైతులకు సకాలంలో రుణాలు అందించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళా రైతులకు రుణాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళా సంఘాలు, పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ఈజీపి, ఎంఎస్ఎంఈ తదితర పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని, పీఎం కిసాన్ పథకంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మొత్తం 775 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీలో పురోగతి సాధించేందుకు బ్యాంకులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. యూనిట్ గ్రౌండింగ్ లక్ష్యాలను చేరుకునేలా సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.లక్ష్యాలు సాధన వివరాలు:ప్రాధాన్య రంగం లక్ష్యం: రూ. 8846.51 కోట్లుసాధన: రూ. 5226.19 కోట్లు (59.08%)అప్రాధాన్య రంగంలక్ష్యం: రూ. 1889.93 కోట్లుసాధన: రూ. 2083.40 కోట్లు (110.24%)వ్యవసాయ రంగం మొత్తం:లక్ష్యం: రూ. 6906.74 కోట్లుసాధన: రూ. 4114.76 కోట్లు (59.58%)పంట రుణాలు: రూ. 3828.50 కోట్ల లక్ష్యానికి రూ. 1983.32 కోట్లు (51.80%)వ్యవసాయ టర్మ్ లోన్లు: రూ. 1407.97 కోట్ల లక్ష్యానికి రూ. 1178.48 కోట్లు (83.70%)విద్యా రుణాలు:లక్ష్యం: రూ. 40.98 కోట్లుసాధన: రూ. 15.04కోట్లు(36.70%)గృహ రుణాలు:లక్ష్యం: రూ. 654.06 కోట్లుసాధన: రూ. 286.07 కోట్లు (43.73%)సమావేశం ముగింపులో 2026–27 సంవత్సరానికి సంబంధించిన ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్ నుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, యుబిఐ ఆర్ఎచ్ బి. శ్రీనివాస్, రిజర్వ్ బ్యాంక్ ఏజీఎం/ఎల్డిఓ ఏం. జెడ్ రెహమాన్, నాబార్డ్ డిడిఎం నికిల్, ఏపిజివిబి అర్ఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


# ఇది మనిషి సృష్టించిన పెను విషాదం ఇరాన్‌లో పాఠశాల బాలికల మృతిపై కెటిఆర్



హైదరాబాద్,మార్చి4 : ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, అమెరికా బలగాలు వైమానిక దాడులతో ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, తన పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ప్రతిదాడులు చేస్తోంది. ఫలితంగా పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ మారణహోమంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి.ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచివేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

# అత్యవసర సేవలు సమర్థంగా అందించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ సూచన



కొత్తగూడెం బ్యూరో మార్చి 05 (విజన్ ఆంధ్ర)జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ అధ్యక్షతన 102, 108 అంబులెన్స్ వాహనాల జిల్లా కోఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 102, 108 అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు సమయానికి తరలించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లో కూడా అంబులెన్స్ వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే ప్రతి పరిధిలో అంబులెన్స్ వాహనాలను సిద్ధంగా ఉంచి గర్భిణీలు, బాలింతలు మరియు ఇతర అత్యవసర రోగులకు తక్షణ సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో 102, 108 జిల్లా కోఆర్డినేటర్లు, డిపిఎంవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి సెంటర్లు సిసి రోడ్లు పాఠశాలలోని ప్రహరీ గోడల పనుల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 04 మార్చిబుదవారం సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనుల మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, సిసి రోడ్లు, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాలపైనసమీక్షించారు. అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడ నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన ఈజీఎస్ పనులు పూర్తి చేసి ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ 15 రోజులు అత్యంత కీలకం అని ఆయా నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం రోజు వారిగా ప్రోగ్రెస్ తీసుకురావాలని ఆయా స్థాయిలో నిర్మాణం పూర్తి కాగానే మాస్టర్ జెనరేట్ చేసుకుని అప్లోడ్ చెయ్యాలని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం, మండలం, గ్రామం వారిగా ప్రారంభాలకు సిద్ధం చెయ్యాలని పంచాయతీ రాజ్ఇంజనీరింగ్అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ఆర్య,పంచాయతీరాజ్ ఈఈ చిరంజీవి, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య ఘటనపై కలెక్టర్ సీరియస్

## ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహా నలుగురిపై సస్పెన్షన్ వేటు

## మోడల్ స్కూల్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, మార్చి 04 :( విజన్ ఆంధ్ర( ఇందల్వాయి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో రామ్ చరణ్ (15) అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణిం చారు. ఈ ఘటనపై ప్రాథమిక విచారణ జరిపించారు. ప్రాంతీయ సమన్వయకర్త గంగారాం నాయక్ నేతృత్వంలో ఇతర జిల్లాల నుండి వచ్చిన ఏకలవ్య మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ స్వామి, డాక్టర్ సైదా జైనబ్, ఫణి కుమార్, డాక్టర్ జ్యోతి ప్రాథమికంగా విచారణ జరిపి నివేదిక సమర్పించారు. వీరి నివేదిక ఆధారంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ ను, హౌజ్ మాస్టర్ కుల్దీప్ యాదవ్ ను, హాస్టల్ వార్డెన్ విశ్వంబర్, మెస్ ఇంచార్జి ఆకాష్ యాదవ్ లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులతో భేటీ అయి, రామ్ చరణ్ ఆత్మహత్య సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామ్ చరణ్ బలవన్మరణానికి పాల్పడడం ఎంతో బాధ కలిగించిందని కలెక్టర్ ఆవేదన వెలిబుచ్చారు. జీవితంలో అనేక సమస్యలు వస్తుంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఆత్మహత్య ఆలోచనలు దరి చేరకుండా, ఏకాగ్రతతో చదువుపై దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు. క్రమశిక్షణతో ముందుకెళ్తే మంచి భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు. తప్పుడు నిర్ణయాలతో నిండు జీవితాన్ని బలవంతంగా అంతం చేసుకోవద్దని, తల్లిదండ్రులకు కడుపు కోత మిగల్చవద్దని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ గంగారాం నాయక్ తదితరులు ఉన్నారు.

## కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 04 మార్చి కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలోపరిశీలించారుఅటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. పిహెచ్సి పరిధిలోని ఆయా గ్రామాలలో గల సబ్ సెంటర్ లో ప్రజలకు ఎలా వైద్యం చేస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని మెడిసిన్, వైద్య పరికరాలు అన్ని అందుబాటులో ఉంచుకుంటు రోగులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## నేడే ధ్యానం, సత్సంగం

ఖమ్మం, మార్చి 4 (విజన్ ఆంధ్ర)పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు అనగా ( మార్చ్ 5 ) సాయంత్రం చొప్పకట్లపాలెం ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్యానం మరియు సత్సంగమం కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో ఆసక్తి ఉన్నవారు అందురూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సభాధ్యక్షులు: పల్లా కొండలరావు . అతిథులు గా కాటేపల్లి అశ్విని బొగ్గారపు రామచంద్రయ్య, తాళ్లూరి రామారావు, చలమల అజెయ్ కుమార్,బోయినపల్లి పున్నయ్య,కొండేటి అప్పారావు, తదితరులు పాల్గొంటారు.

## హోలీ సంబరాలు



బెల్లంపల్లి మార్చి 04 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలో బుధవారం హోలీ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా .తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ హోలీ పండుగ సందర్భంగా ఏసీపీ రవి కుమార్‌ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణంలోని ప్రముఖ వ్యాపారులను వారి దుకాణాలు, ఇళ్ల వద్దకు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలుపగా, వారు కూడా పరస్పరం రంగులు పూసుకుని పండగ వేల సంతోషం పంచుకున్నారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాల్లో పాల్గొన్నారు. కాలనీలు, ప్రధాన రహదారులు రంగులతో కళకళలాడాయి.


## మల్లారపు చిన్నరాజం కుమార్తె నిశ్చితార్థ వేడుక

### హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బెల్లంపల్లి, మార్చి 04 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లారపు చిన్నరాజం కుమార్తె నిశ్చితార్థ వేడుక బుధవారం వీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, దంపతులు , వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, టీపీసీసీ మెంబర్ చిలుముల శంకర్, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, కౌన్సిలర్లు నిచ్చకోల వంశీ,చింతల వసంత, బేతి శ్రవణ్, సీనియర్ నాయకులు మంతెన కొమురయ్య, ఓబీసీ కో–చైర్మన్ బండి లక్ష్మణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రేగుల రాజలింగు, మాజీ కౌన్సిలర్ సముద్రాల లావణ్య,తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సాయి దీక్షిత్ ను అభినందించిన కార్మెల్ పాఠశాల ప్రిన్సిపల్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 04,
(విజన్ ఆంధ్ర)మంచిర్యాలలోని కార్మెల్ కాన్వెంట్ పాఠశాల కు చెందిన సాయి దీక్షిత్ గత నెల 25 నుండి ఈనెల ఒకటో తేదీ వరకు వెస్ట్ బెంగల్ లో జరిగిన సబ్ జూనియర్ వాలిబాల్ కు జాతీయ స్థాయిలో మన రాష్ట్రం నుండి జట్టుకు ప్రాతినిత్యం వహించినందుకు సాయి దిక్షిత్ ను కార్మెల్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సారూప్య,వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ సీమ,సిస్టర్ సోఫి తోపాటు పి ఈ టి లు అనిల్, ఫ్రాన్సిస్, సిబ్బంది అభినందించారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వెనుకకు తీసుకోవాలి

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 04,(విజన్ ఆంధ్ర)స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని మార్క్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు అజ్మీర లాల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఏఐకేఎంఎస్ సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా, యూరప్ యూనియన్ తో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల మూలంగా భారతదేశ వ్యవసాయ రంగం కుప్పకూలిపోయే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని, అభివృద్ధి చెందిన సామ్రాజ్యవాద దేశాల వ్యవసాయ ఉత్పత్తులు మొక్కజొన్న, సోయాబీన్, డైరీ ఉత్పత్తులు ఇబ్బడి ముబ్బడిగా మనదేశంలోకి దిగుమతి చేసుకోవడం వలన చిన్న చిన్న కమతాలు కలిగిన 70 శాతం రైతాంగానికి మరణ శాసనం లిఖించబడుతుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగానికి ఇస్తున్న సబ్సిడీలు, రాయితీలు రద్దు చేయడం వలన ప్రోత్సాహం కరువైందని పేర్కొన్నారు. అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పండించిన పంటలకు సరైన ధర లేక సతమవుతమవుతున్న మన రైతాంగానికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు "స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు" మరింత నష్టం జరిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో బడా పెట్టుబడిదారీ సంస్థలు భారత వ్యవసాయ రంగాన్ని కబలించబోతున్నాయన్నారు. ఇదే కాకుండా నూతనంగా తీసుకువస్తున్న విద్యుత్ బిల్లు, విత్తన బిల్లు వలన పూర్తిగా వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి సంస్థల చేతుల్లో పెట్టడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో నడుస్తున్న మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు బట్టబయలైనాయన్నారు. ఇప్పటికే దేశంలోని పబ్లిక్ రంగ పరిశ్రమలను ఒక్కొక్కటి అంబానీ, ఆదానీలకు దారా దత్తం చేశారని విమర్శించారు. భారత దేశ జీవనాడి అయినా వ్యవసాయ రంగాన్ని కూడా కంపెనీలకు కట్టబెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, భారత వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి రైతాంగం ఐక్యంగా ఉద్యమించటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్కేయం మార్చి 9వ తేదీన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలపై ఢిల్లీలో జరుప తలపెట్టిన "మహా పంచాయతీ"ని మార్చి 13 నుండి ఏప్రిల్ 14 వరకు ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని కోరారు. విదేశీపత్తిపై 11శాతం సుంఖాన్ని రద్దు చేయడం వల్ల దేశంలోని రైతులు పండించిన పత్తి కి గిట్టుబాటు ధర రాకుండా పోతుందని, సి సి ఐ నిర్ణయించిన ధర రూ: 8129 పలకటం లేదని, ప్రైవేటు వ్యాపారస్తులు పత్తికి క్వింటా ఒక్కంటికి రూ, 5 వేలు నుండి రూ 6 వేలకు మించటం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి పత్తి రైతులకు నిర్ణయించిన రేటు ప్రకారం 8 వేల 129 రూపాయలు రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రత్నం తిరుపతి, కిష్టన్న, పోషన్న, రమేష్, రాజేష్, రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల దయావృధులు – మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్

### పదవిలో ఉండంగా గ్రామాల అభివృద్ధి కొరకు పాటుపడిన నాయకుడు....

### పదవి కాలం ముగిసిన రైతులకొరకుపాటుపడుతున్నా దయావృధులు...

### కొండపాక మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర ) మార్చి 4 సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల పరిధిలోని తపస్ పల్లి డ్యామ్ నుండి ఇదే నియోజకవర్గంలోని కొండపాక మండల పరిధిలోగల గ్రామాలైన తిమ్మారెడ్డిపల్లి, కొండపాక, సిరసనగాండ్ల, జప్తి నాచారం, నాగిరెడ్డిపల్లితో పాటు మరికొన్ని గ్రామాలకు డి ఫోర్ కెనాల్ ద్వారా విడుదలయ్యే నీటితో ఆయా గ్రామాల చెరువులు నిండి రైతులకు యాసంగి వరి సాగుకు సాగునీటి కొదవలేకుండా చుసిన గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంమని ఆపార్టీ కొండపాక మండల మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్ అన్నారు. బుధవారం డి ఫోర్ కెనాల్ ద్వారా వచ్చే సాగునీటి కాల్వ చెత్త చెదారంతో నిండి పిచ్చిమొక్కలు మొలవడం వల్ల సాగునీటికి ఆటంకం ఏర్పడడంతో చేరుల్లోకి నీరు చేరడంలేదని ఆయ గ్రామాల రైతులు అనంతుల అశ్విని ప్రశాంత్ దృష్టికి తీసుకుపోవడంతో వారు వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో జేసిబి యంత్రల ద్వారా కాల్వలోని పూడిక తీసి రైతుల పట్ల దయావృధులయ్యారు. అనంతరం అక్కడే రైతులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండపాక సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గిరాయిపల్లి సంజీవరెడ్డి, సిరిసనగండ్ల గ్రామ సర్పంచ్ ఎల్లం, దమ్మఖపల్లి సర్పంచ్ జ్యోతి బాలస్వామి. మర్పడగ గ్రామ సర్పంచ్ బాలరాజు, చిట్టి నరసింహారెడ్డి, యాదయ్య, కాశ బోయిన సత్యం టైలర్, రేపాక చిన్న స్వామి, సింగాటం రాములు, కోయిల శ్రీనివాస్, మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి


### వికారాబాద్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేజీబీవీ విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ దీపక్ తివారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్ల ను వెరిఫై చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు? రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించూకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కె జిబివి ప్రిన్సిపాల్ స్వరూప, ఎం ఇ ఓ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి గాజుల భారతి శ్రీనివాస్ కు కీర్తి రత్న అవార్డు



ఖమ్మం మార్చి 4 (:విజన్ ఆంధ్ర)ఖమ్మం సాహితి ఆడబిడ్డలకు సత్కారం నిన్న విజయవాడ లో శ్రీశ్రీ కళా వేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యం లో వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా అధ్యక్షులు గాజుల భారతి శ్రీనివాస్ కు 2026 కు గాను మహిళా ప్రత్యేక అవార్డు కీర్తి రత్న ను కత్తిమశీడ ప్రతాప్, ఈశ్వరి భూషణం, దేవికా రాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నిరంగాలలో మహిళలు అగ్రస్థానంలో ఉంటూ సమాజసేవా, విద్యాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకోశీటున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వేంకట స్వామి నాయుడు కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్,బి సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, కాంతేశ్వర్ రావు, జయవాసు, కొంపెల్లి రామయ్య, శైలజ, వసంత, మధు శ్రీ, కందుల సుధాకర్, గుడిసె రాజశేఖర్,శోభనాద్రి, సలాం, హుస్సేన్, వీరభద్రం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన, కలెక్టర్ బాధావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 04తాడూర్ మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఏర్పాటుచేసినఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో 98 మంది విద్యార్థులకు గాను 96 మంది విద్యార్థులు నేటి పరీక్షకు హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 34 పరీక్షా కేంద్రాల్లో 6125 విద్యార్థులకు గాను 5936 మంది విద్యార్థులు హాజరు కాగా 189 మంది విద్యార్థులు నేటి పరీక్ష గైర్హాజర్ అయినట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు.

## బెల్లంపల్లి లో ఆర్యవైశ్యుల హోలీ సంబరాలు



బెల్లంపల్లి, మార్చి 04 విజన్ ఆంధ్ర రంగుల పండుగ హోలీ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో ఆర్యవైశ్యుల సమాజం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు..
చెడుపై మేలుకి సంకేతంగా హోలీ పండుగను జరుపుకుంటామని, పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు ప్రత్యేకంగా పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో భాగంగా పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచుకున్నారు. సమాజ ఐక్యతకు ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. శాంతి, సౌహార్ద వాతావరణంలో హోలీ సంబరాలు చేసుకున్నారు.

## కొమర వెల్లిమండలంలోనికస్తూరిబా గాంధీ బాలికల మధ్యాహ్నభోజనప్రక్రియపరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 04 మార్చికొమురవెల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాగారా అన్నం, ఆలుగడ్డ, టమాటా గుడ్డు, సాంబారు, పెరుగు లను తనికి చేశారు. భాగార అన్నం ఎలాంటి వాసన, రుచికరంగా లేదని, ఆలుగడ్డ మరి పలచగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను ప్రకారం వండకుండా చేసిన వంటలు సైతం నిర్లక్ష్యంగా నాణ్యతగా ఎందుకు చేయలేదని వంట సిబ్బందిపై మండిపడ్డారు. కూరగాయలు లేవని ఇష్టానుసారంగా వంట చేసి పిల్లలకు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మెనూ పాటించినందుకు చేసిన వంట నాణ్యతగా చేయనందుకు గాను ఎస్ఓ పైన యాక్షన్ తీసుకోవాలని డీఈఓ కు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో పదవతరగతివిద్యార్థులతోఆప్యాయంగాపలకరించారు. పదవ తరగతి పరీక్షలు 14 వ మొదలు కావున కఠిన సబ్జెక్ట్స్ ఏమైనా ఉన్నాయా ఎలాసన్నద్ధంఅవుతున్నారని అడగ్గా గణిత సబ్జెక్ట్ పైన రోజు ఒక గంట పాటు అదనంగా తరగతులు నిర్వహించి విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. గణితాన్ని సులభతరంగా ఎలా నేర్చుకోవాలో రాయలో మెళకువలు నేర్పించాలని అలాగే అన్ని సబ్జెక్ట్స్ పిల్లలకు అర్థం అయ్యేలా మంచి బోధన అందించాలనిఉపాధ్యాయులనుఆదేశించారు. విద్యాలయంలో భోజనం, ఆరోగ్యం, వసతి చదువు విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు అత్యంత జాగ్రత్తగా తీసుకోవాలనిఆదేశించారు.

## కరీంనగర్ మంత్రి కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా హోలీ సంబరాలు

### హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి, నరేందర్ రెడ్డి



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 04 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ కార్పొరేటర్లు, మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్ద హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. కరీంనగర్ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, పర్వతాల మల్లేశం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసయ్య, పడాల అజయ్ గౌడ్, వంగల విద్యాసాగర్, యాగండ్ల అనిల్ కుమార్, ఆనంద్, ఎండి సలీముద్దీన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్ గడ్డం శ్రీరాములు, మునిగంటి అనిల్ తో పాటు పలువురు నాయకులు ఘనంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుంది ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు శాసనసభ్యుల సహకారంతో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామని, ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల జీవితాలు రంగుల మయం కావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## భార్య కాపురానికి రాకపోవడంతో ఆవేదన పురుగుల మందు తాగా భర్త ఆత్మహత్య

పెద్దపల్లి,మార్చి4 : కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన చెప్పాల దేవేందర్ (38) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిలో గల గుండారం గ్రామ శివారులోని పత్తి చేసులో ఈ దారుణానికి పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ, సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణి సంస్థ ఆర్జీ–3 పరిధిలోని సెంటినరిరాలనీ నర్సరీలో ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం రాత్రి దేవేందర్ పేరపల్లిలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై గాలింపు చర్యలు చేపట్టారు.

## పల్లెదవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 4 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామంలో పల్లె దవాఖాన ను అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కిరణ్ మై, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప తో కలసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ దవాఖానను ప్రారంభించడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. గ్రామ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డాక్టర్లు మహమ్మద్ అలీ, జి రాజు, ప్రసన్న రాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక, యాకుబ్ భాష, డి ఈ శ్రీనివాసులు, ఏ ఈ రహీం, వరలక్ష్మి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఏఎన్ఎం లు సూపర్వైజర్లు గ్రామ ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కిరెడ్డి కరుణసింహారెడ్డి, సామాజిక కార్యకర్త శాంత కుమార్, ధర్మవరం నరసింహ, బీసీ నాయకులు బీచుపల్లి నాయుడు, ఎలుక మద్దిలేటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే టోర్నమెంట్ లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేత




వెంకటాపురం నూగూరు మార్చి 04 (విజన్ ఆంధ్ర) రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ సూర్య షో టోకాన్ కరాటే-డూ- స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా, తాడ్వాయి మండలం రెడ్డిగూడెం గ్రామం లో ఈనెల మార్చి 01 ఆదివారం నిర్వహించిన కరాటే టోర్నమెంట్ లో వెంకటాపురం మండలకేజీబీవీ, చిరుతపల్లి1, చిరుతపల్లి2 పాఠశాలలకు సంభందించిన విద్యార్థులు గెలుపుపొందారు . గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ , ,బ్రాజ్ మెడల్స్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ చేతుల మీదుగా అందజేసి అభినందనలు తెలిపారు .కరాటే మాస్టర్ గొందిహనుమంత్ , తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణం కడు రమణీయం

### -అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం



వెంకటాపురం (నూగూరు )మార్చి 04 (విజన్ ఆంధ్ర)అనువంశిక ధర్మకర్త,చైర్మన్ శ్రీ శ్రీ రాజా రాఘవ రాజు అభిలాష వర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారితిరుకళ్యాణ మహోత్సవం బుధవారం నిర్వహించారు.ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి శ్రీ అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో భక్త జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణం కమనీయం ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుండే కాకుండా తెలంగాణ రాజధాని, ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ , మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కళ్యాణం తిలకించారు.ఫిబ్రవరి 28 ద్వాదశి అధ్యయనోత్సము నుండి మొదలై మార్చి 09 షష్టి వసంతోత్సవం తో తిరు కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్ళ, మంచినీటి సౌకర్యం కల్పించారు.గత సంవత్సరం కంటే ఈసంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు అని ధర్మకర్త చైర్మన్ శ్రీ శ్రీ రాజా రాఘవ రాజు అభిలాష వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి మహేష్, సిబ్బంది అజయ్, కవిత ,పుర ప్రముఖులు , భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వేట్లపాలెం ఘటనలో మరొకరు మృతి 25కు చేరిన మృతుల సంఖ్య

కాకినాడ,మార్చి4 : కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో మృతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. పంట పొలాల మధ్య నెలకొల్పి తయారీ కేంద్రంలో ఫిబ్రవరి 28న ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## జిల్లా లో కల్తీ పాలు,ఇతర కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే సంచాలకులు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ కు సమాచారం ఇవ్వండి

### అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్

కడప,మార్చి 04: (విజన్ ఆంధ్ర)కడప నగరము నందు పాలు మరియు పాల పదార్థాల యొక్క కల్తీని నివారించుటకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ రామచంద్ర వారి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హరిత మరియు మెడికల్ ఆఫీసర్ రియాజ్ అహ్మద్ వారి ఆధ్వర్యం లో పాలు మరియు పాల పదార్థముల కల్తీను గుర్తించు విధానంపై అవగాహన సదస్సు కార్యక్రమం డిఎల్టిసి కాలేజ్ నందు ఐటిఐ సర్కిల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మాట్లాడుతూ. కల్తీ పాలు,ఇతర కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే సంచాలకులు 08645-2410295,జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 944037975 5 నెంబర్ల కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.పాల వ్యాపారులు వారి స్వలాభం కోసం పలు రకాల ప్రమాద కరమైన రసాయనాలు యూరియా డిటర్జెంట్ పౌడర్ నూనె మరియు సింథటిక్ పాలనుతయారుచేస్తున్నారని,ఇవి తాగిన వారికి అజీర్ణం, వాంతులు జీర్ణకోశ సంబంధిత సమస్యలు మొదలైనవి వస్తాయని తెలిపారు. ఇలాంటి కల్తీ పాలు మరియు ఇతర కల్తీఆహారపదార్ధములు తయారీకి పాల్పడితే వారిపై ఎఫ్ఎస్ఎస్ఐ యాక్ట్ 2006 ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష మరియు ఐదు



లక్షల వరకు జరిమానా విధిస్తామని ఫుడ్ కంట్రోలర్ అధికారులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలు పాల విక్రయదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 4 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజులపాటు నిర్వహించు ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈనెల 5న మండల స్థాయిలో తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి 99 రోజుల కార్యక్రమాలపై ప్రణాళిక తో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం 10 అంశాలతో ఐదు దశల్లో నిర్దేశిత తేదీలలో ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. మార్చి 6వ తేదీన గ్రామస్థాయిలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వివిధ సంక్షేమ పథకాల అమలు, చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సమగ్రంగా రూపొందించి సమర్పించాలన్నారు. భూభారతి, ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణాల అనుమతులు, తదితర అన్ని దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి కార్యాలయం మొదలుకొని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున చేయాల్సిన కార్యక్రమాలను వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎన్సిడి స్క్రీనింగ్ లో, టీబీ పరీక్షల్లో చాలా వెనుకబడిందని, 99 రోజుల కార్యాచరణలో లక్ష్యాలను




చేరుకోవాలన్నారు. ప్రతి గురువారం మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయం, మహిళా సంక్షేమం, యువత, పర్యావరణం, తదితర విషయాల్లోనూ ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో ముందుండేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు తమ శాఖ తరపున అవసరమైన సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కట్టడి చేశామని, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, పోలీస్ శాఖ తరపున ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి దారి చూపించండి మహాప్రభు అంటూ విద్యార్థులు బురదలో మోకాళ్లపై నిరసన



మైదుకూరు, మార్చి 4 నియోజకవర్గంలోని చాపాడు మండలం ఎన్ ఓబాయపల్లె పంచాయతీలోని తిప్పి రెడ్డి పల్లె గ్రామానికి వెళ్లే రహదారి ని పగలగొట్టడం వలన మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆ గ్రామానికి వెళ్లే రహదారి మొత్తం బురద నీటితో నిండిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ నేపథ్యంలో గ్రామ మహిళలు, విద్యార్థులు రోడ్డుపైనే బురద నీటిలో మోకాళ్లపై కూర్చొని మాకు దారి చూపండి మహాప్రభు అంటూ నిరసన వ్యక్తం చేశారు మా గ్రామానికి ఏ ఒక్క వాహనం రావాలన్నా దారి లేక అనేక అగసాట్లు పడుతున్నామని గ్రామంలో ఎవరైనా చనిపోయిన తీసుకెళ్లడానికి కూడా సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా నాయకులకు ఎలక్షన్లు వస్తే మా ఓట్లు మాత్రం మీకు అవసరం, మా కనీస అవసరాలు అయినా తీర్చరా అంటూ రాజకీయ నాయకులను వారు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి వెంటనే మా గ్రామానికి రహదారి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను. డిమాండ్ చేశారు

## రాష్ట్రస్థాయి సెమినార్కు ఎంపికైన భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వాణి కి ఘన సన్మానం



కొల్లాపూర్ మార్చి 4 : (విజన్ ఆంధ్ర) రాష్ట్రస్థాయి సెమినార్కు పెంట్లవెల్లి గర్ల్స్ హై స్కూల్ నుండి భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వాణి ఎంపిక కావడం ఎంతో సంతోషదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. తమ పాఠశాల నుండి సాంకేతిక ప్రపంచంలో మరుతున్న పరిస్థితుల్లో విజ్ఞాన శాస్త్ర విద్య యొక్క పాత్ర అనే అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్కు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఎంపికైన పెంట్లవెల్లి జిల్లా పరిషత్ గర్ల్స్ పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వాణి నీ గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు ఆమెను అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెంట్లవెల్లి గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి ఇచ్చిన విద్యా రిపోర్టును స్వాగతిస్తున్నాం

### ఆకునూరి మురళి పై ప్రతి పక్షాల విమర్శలు వెంటనే మానుకోవాలి



కొల్లాపూర్ మార్చి 4 : (విజన్ ఆంధ్ర) విద్య శాఖ చైర్మన్ ఆకునూరి మురళి కమీషన్ సభ్యులు కలిసి తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందిచలని ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కి చైర్మన్ గా ఉన్న ఆకునూరి మురళి తో పాటు 12 మంది పిహెచ్డి స్కాలర్లు ఇప్పుడు ఉన్న ప్రభుత్వ విద్యా విధానంపై ఉపాధ్యాయుల బోధనపై ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులపై విద్య శాఖ కమిటీ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలను తిరిగి అధ్యయనం చేసి విద్యార్థుల తల్లిదండ్రుల అలాగే ప్రజల ఉద్దేశలు , అభిప్రాయాలు తెలుసుకొని, వాళ్లు చెప్పిన వాస్తవాల రిపోర్టునే ప్రభుత్వనికి నివేదిక అందించటం జరిగింది అని అందులో ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని ఎక్కడ మెన్షన్ చేయలేదని , కొత్తగా రిక్రూట్మెంట్ అయ్యే ఉపాధ్యాయుల జీతాల విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కనపర్చిందని , ఈ విషయాన్ని అవసరమైన చర్చగా ప్రతిపక్షాలు ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్నారు అని యాపట్ల డిప్యూటీ సర్పంచ్ పబ్బతి అజయ్ కుమార్ అన్నారు. అలాగే టీచర్ ల కి జీత బత్యాలు ఎక్కువ , పాఠశాల పరిసరాలు అపరి శుభ్రంగా ఉన్నాయ్ అలాగే పాఠశాల లో కనీస వసతులు లేవు అని విద్యార్థులకు మంచి చదువు అందించాలి అని తేల్చిందే తప్ప, ఈ విషయాన్ని ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా భూతద్దాం లో చూపిస్తూ ఆకునూరి మురళిని ఒక దోషిని చూస్తున్నట్లు చూపిస్తూ ఒక నిజాయితీ గల రిటైర్డ్ ఐఏఎస్ పై అబండలు చేయటం వలన మీకు కలిగే ప్రయోజనం కేవలం మీ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం మాత్రమే. అని పబ్బతి అజయ్ కుమార్ అన్నారు.

## అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోళ్లు

### పంటలు పండించినా కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన మాజీమంత్రి హరీష్ రావు

సిద్దిపేట,మార్చి4 : తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పడం లేదని అన్నారు. షాపుల్లో ఇవ్వాల్సిన యూరియా యాపుల్లో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన రేవంత్ సర్కార్ విఫలమయ్యిందని అన్నారు. కోతల దశకు వచ్చినా పంట పెట్టుబడి సాయం ఇవ్వలేని దుస్థితికి చేరిందని పేర్కొన్నారు. కనీసం పండించిన పంటైనా అమ్ముకుందా మంటే కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ అదే నిర్లక్ష్యం, వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, ఆరేపల్లి (అక్కెనపల్లి) గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో మక్క సాగు చేస్తున్న రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని అన్నారు. అనేక జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, అసలు ఏర్పాటు చేయక పోవడం, చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా సదుపాయాల లేమి వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయని హరీష్‌రావు పేర్కొన్నారు.

## జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద సంత్ కబీర్, జాతీయ చేనేత అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

### చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పద్మ

గద్వాల మార్చి 4 (విజన్ ఆంధ్ర)జిల్లాలోని చేనేత కార్మికులకు 2025 సంవత్సరానికి గాను చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగి ఉన్న చేనేత కార్మికులకు, జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద సంత్ కబీర్ అవార్డు, జాతీయ చేనేత అవార్డులను ప్రదానం చేయనున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పద్మ ఒక ప్రకటనలో తెలిపారు.సంత్ కబీర్ అవార్డు అర్హతలు:గతంలో జాతీయ లేదా రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన చేనేత కళాకారులు/డిజైనర్లు అర్హులు.31-12-2025 నాటికి కనీసం 50 సంవత్సరాల వయస్సు ఉండి చేనేత రంగంలో కనీసం 20 సంవత్సరాల అనుభవం ఉండాలి.జాతీయ చేనేత అవార్డు అర్హతలు:చేనేత కళాకారుల 31-12-2025 నాటికి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉండి, చేనేత రంగంలో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి. ఇతర రంగాల కళాకారులు 31-12-2025 నాటికి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉండి చేనేత రంగంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలిఆసక్తి కలిగిన చేనేత కార్మికులు వీవింగ్ & డిజైనింగ్ కేటగిరి కింద అధికారిక వెబ్‌సైట్ www. handlooms.nic.in ద్వారా ఈ నెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు కాపీలను చేనేత సేవా కేంద్రం, వీవర్స్ సర్వీస్ సెంటర్, చేనేత భవన్, 2వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్ లో సమర్పించి, సంబంధిత జిల్లా కార్యాలయానికి సమాచారం అందజేయాలని సూచించారు.

## అంగరంగ వైభవంగాశ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

### రూ. 32 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీరంగాపురం గ్రామాన్ని



పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టీ.లింగంపల్లి ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుకరన

### ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించండి పాలిటెక్నీకల్ లైబ్రరీయన్ గోవింద్ రావు





అందోల్/మెదక్ మార్చ్ 04(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం టీ.లింగంపల్లి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రింటర్ ను మాజీ సర్పంచ్ దొండి రావు తనయులు సాఫ్ట్ వేర్ శాంరాయినోళ్ళ వైశాలి - పాలిటెక్నీకల్ లైబ్రరీయన్ గోవింద్ రావు,సామాజిక సేవకులు,విజన్ ఆంధ్ర అందోల్ నియోజకవర్గం జర్నలిస్ట్ సంతోష్ రావు బ్రదర్స్ పాఠశాల ఉపాధ్యాయులు దినకర్ కు అందజేశారు. ఈ సందర్బంగా గోవింద్ రావు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోదిస్తారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణతో ఉండేవిదంగా చూడాలని అన్నారు. గ్రామంలోని విద్యావంతులు చదువుకునే వారిని ప్రోత్సహం అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల బృందం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాజీ రావు, జైపాల్ రెడ్డి,సుభాష్ రావు, ఓని ం, లింగవ్వ, చంద్రయ్య, అయ్యుబ్, అమృత్ రావు,దత్తురావు,అంజి,ఆమెర్,మల్లేశం,బస్వరాజ్,మైపాల్,దావీద్, శాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కందకుర్తి వద్ద గల గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన సిపి



నిజామాబాద్ మార్చ్ 04:( విజన్ ఆంధ్ర )నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, బుధవారం రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందకుర్తి పుష్కర ఘాట్లను పర్యవేక్షించడం జరిగింది. ఇందులో భాగంగా 2027 సంవత్సర కాలంలో రాబోయే గోదావరి పుష్కరాలతో ఉద్దేశించి పుష్కర ఘాట్ల ఏర్పాట్లు , మహిళలు దుస్తులు మార్చుకునే గదులు , పుష్కర ఘాటుకు వచ్చే రోడ్డు ,వెళ్లే దారులను , పార్కింగ్ ప్రదేశాల , నీళ్లలో ఎవరు కూడా మునిగి ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటులను, చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి, గత పుష్కరాల్లో ఏమేం లోటుపాట్లు ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు, ఇతర అవరోధాలు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పినారు.

ఈ సందర్బంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్ , బోధన్ రూరల్ సర్కిల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్. ఐ. కే. చంద్రమోహన్ మరియు కందకుర్తి సర్పంచ్ ఉపసర్పంచ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి ఒకరి మృతి



ముధోల్,మార్చ్ 04 (విజన్ ఆంధ్ర): ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ లో బావిలో దూకి ఒకరి మృతి చెందినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన ముథోల్ లోని బోయి గల్లికి చెందిన లింగన్న (48) అనే వ్యక్తి కొన్ని నెలల క్రితం నుండి మద్యానికి బానిన అయ్యాడని అన్నారు. బుధ వారం మద్యం తాగి వచ్చి భార్యతో డబ్బులు ఇవ్వాలని గొడవపడగా డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంటి నుండి వెళ్లిపోయాడు. మృత్రుడు లింగన్న ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా గ్రామంలోని బావిలో పడినట్లు సమాచారం తెలిసింది. బావిలో మురికి నీరు ఎక్కువగా ఉండడంతో ఈ విషయాన్ని ఫైర్ ఇంజన్ సిబ్బందికి తెలియజేశారు. అప్పటికే లింగన్న బావిలో మృతి చెందాడు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## గ్రామాల్లో ఘనంగా హోలీ పండుగ



ముధోల్ 04మార్చ్ (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా 'ముధోల్ మండలంలోని విట్టోలి, ముద్గల్, మచ్కల్,చించాల తోపాటు తదితర గ్రామాల్లో బుధవారం ప్రజలు హోలీ పండుగ సంబరాలను ఘనం గా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఒకరినొకరు చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులను ఒకరి పైన ఒకరు చల్లుకున్నారు. ఈ సందర్భంగా విట్టోలి సర్పంచ్ రుచిత –దిగంబర్ ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ను కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగాను వాట్సప్, ఫేస్ బుక్ తోపాటు ఫోన్ ల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### ఇందిరమ్మ ఇళ్లకు మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గర్ల్స్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహణ, బోధన విధానం, విద్యార్థినుల విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. స్లో లెర్నర్స్‌గా గుర్తించిన విద్యార్థినుల వివరాలు తెలుసుకుని, వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినుల మార్కుల జాబితాను పరిశీలించారు. అనంతరం వంటశాలను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేసి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవాలని తహసీల్దార్ కు సూచించారు. 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి రాబోయే పరీక్షలకు సమర్థంగా సిద్ధం కావాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. అనంతరం పెద్దమందడి మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ సమస్యపై విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.



ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ఎద్దమందడి మండల కేంద్రంలో, వెల్టూరు గ్రామంలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాల కోసం వారికి అవుతున్న ఖర్చు గురించి ఆరా తీశారు. ఇంటి నిర్మాణం కోసం ఎక్కడ అప్పు తీసుకోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. అదేవిధంగా మండల పరిధిలో ఇంకా గ్రౌండింగ్ కు నోచుకోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలోనే పెండింగ్ బిల్లులు కూడా లబ్ధిదారుల ఖాతాల్లో పడతాయని కలెక్టర్ తెలిపారు. పెద్దమందడి మండల కేంద్రంలో రూ. 5 లక్షల వ్యయం తో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో ఏమైనా సందేహాలు ఉంటే నమూనా ఇందిరమ్మ ఇంటిని సందర్శించి, ఇంజనీర్లని అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ డిఈ విఠోభా, తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, పాఠశాల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

### అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

### 6న జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం







నిజామాబాద్, మార్చి 04 :( విజన్ ఆంధ్ర )ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భద్రతా చర్యలు, వివిధ వర్గాల వారి సంక్షేమం, కల్తీ కల్లు, మత్తు పదార్థాల నిరోధానికి చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలు, రైతు సంక్షేమం.. వ్యవసాయం, విద్య, యువత.. క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా జిల్లాలో అన్ని ఆసుపత్రులు పి.హెచ్.సీ సెంటర్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మాతా శిశు మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రి పనితీరులో స్పష్టమైన మార్పు రావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు ప్రజా ఆరోగ్యానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కల్తీ ఆహార పదార్థాలు నిరోధానికి ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. 14 – 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలికలకు హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక అందేలా చూడాలన్నారు. సోలార్ విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఆశించడం నేరమా? నిర్ణతలు ప్రజలు, బండి సంజయ్ కాదు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్.



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 04 (విజన్ ఆంధ్ర)ప్రజాస్వామ్యంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని, రాజకీయ పార్టీగా ఆశించడం నేరమా?. అని బుధవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ గా ,మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు... ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో నాయకత్వం ఎవరికి దక్కాలో నిర్ణయించేది బండి సంజయ్ కాదు. మరో వ్యక్తి కాదు. ప్రజలే న్యాయ నిర్ణేతలు, అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం కావు. అవి ప్రజల విశ్వాసంపై ఆధారపడి ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దేశానికి పట్టిన గ్రహణం ఎవరో ప్రజలకు తెలుసు శ్రీ ఎద్దేవా చేశారు. గత 12 ఏళ్లుగా ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి తమాషా చూస్తున్నారు అని మండిపడ్డారు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మీరా మాట్లాడేది. అని విమర్శించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన వ్యవస్థలు అస్తవ్యస్థంగా మారింది..ప్రభుత్వ రంగ సంస్థలు తెగనమ్ముతున్నారు. అని ఆరోపించారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి..పేదలను ఆదుకునే ప్రయత్నం చేయలేదు.అని మండిపడ్డారు. విద్వేషాన్ని రెచ్చగొట్టి మైనార్టీ లను అణగారిన వర్గాలను బూచిగా చూపి మీరు అధికారాన్ని చెలాయిస్తున్నారు.. నిత్యం మతవిద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారు.కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈడి సీబీఐ కేసులతో విపక్ష ప్రభుత్వాలను కూలుస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రాజకీయం మీది.దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశ ప్రజలకు ఐక్యతను చాటి మీ ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేస్తున్న రాహుల్ గాంధీ గారిని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మిస్తే మీ ముఖం మీదే పడుతుంది ఆ వాస్తవాన్ని బండి సంజయ్ తెలుసుకోవాలి.రెండు సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయి తెలంగాణ కు ప్రత్యేక నిధులు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్ మీ వ్యవహారశైలి మార్చుకోవాలి. అని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ వేశారు.

# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూత



నిర్మల్ జిల్లా 'ముధోల్ 04మార్చ్ (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా 'ముధోల్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లీకి చెందిన నిరుపేద విద్యార్థుల సంవత్సర విద్యాభ్యాసం కొరకు గ్రామ పెద్దలు ఆర్థిక చేయుతను అందజేశారు. ఇటీవలే మండల కేంద్రానికి చెందిన కనకాపురం రవి అకాల మరణం చెందారు. దీంతో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వారి కుమార్తె, కుమారుడి సంవత్సరం ఫీజును సంఘ పెద్దలు ప్రధానాచార్యులు సారథి రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్దదిక్కు రవి ఇటీవల మృతి చెందడంతో విద్యార్థుల సంవత్సర ఫీజును చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పెద్దలు ఈడే పోల్ల ముత్తన్న, రోళ్ళ బాలాజీ, కే .గంగాధర్, భూషోల్ల దేవన్న, సంగొల్ల సాయినాథ్ , గోపి, ఇడే పోల్ల పందరి, రోళ్ళ రాజు,ఏ. రాజు,ప్రవీణ్, ప్రకాష్, ఎల్లయ్య, గోసుల రాజు, మున్నూరు కాపు మండల అధ్యక్షులు గడ్డం సుభాష్, నవీన్,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో దారుణం

-- ప్రైవేటు ఆసుపత్రి చెత్త బుట్టలో శిశువు

-- సిబ్బంది చోరవతో వెలుగు చూసిన వైనం

-- భరోసా, శిశు రక్షణలో తల్లి శిశువు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 4 విజన్ ఆంధ్ర నాగర్ కర్నూల్ జిల్లాలో మానవీయ విషాదకర దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన మగ శిశువులు కవర్లో కట్టి చెత్తబుట్టలో వేసి వెళ్లిన ఘటన మనోవేదన గురిచేస్తుంది. ఆస్పత్రికి సిబ్బంది అప్పుడే పుట్టిన శిశువు శబ్దం విని పరిశీలించగా చెత్తబుట్టలోని అప్పుడే పుట్టిన మగ శిశువు కవర్లో ఉండడం గమనించాలి. వెంటనే పోలీసులకు సమాచారం అందించి శిశువును బుట్టలో నుంచి తీసి జన్మనిచ్చిన తల్లిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రిలో మైనర్ బాలిక ప్రసవించిన ఘటన వెలుగు చూసింది. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెంది ఇంటర్ చదువుతున్న ఓ 16 ఏళ్ల బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ తన తల్లితో పాటు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వచ్చింది. ఆస్పత్రి వైద్యుడు ఓ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ కు రెఫర్ రాశారు. స్కానింగ్ కొరకు పూర్తి వివరాలు నమోదు అనంతరం పురిటి నొప్పులు అధికం కావడంతో వెంట వచ్చిన తల్లి పక్కనే ఉన్న బాత్రూంలోకి తీసుకెళ్ళింది. బాత్రూంలో బాలిక పురిటి నొప్పులతో ఇబ్బందులు పడుతూ బాబుకు జన్మనిచ్చింది. బాలిక తో పాటు వచ్చిన మహిళ అప్పుడే పుట్టిన బిడ్డను కవర్లో వేసి పక్కనే ఉన్న చెత్తబుట్టిలో పడేయడాన్ని ఆసుపత్రి సిబ్బంది గుర్తించారు. ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు బిడ్డతోపాటు తల్లిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు చెప్తున్నారు. విషయం తెలుసుకున్న భరోసా, శిశు సంరక్షణ సిబ్బంది తల్లి బిడ్డను పరిశీలించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సదరు బాలిక జిల్లాలోని ఓ కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదు వుతూ సోమవారం ఉదయం పరీక్షలు కూడా రాసినట్లు తెలిసింది.

## ఐటీ కారిడార్లోని జంక్షన్ల విస్తరణను పరిశీలించిన సీసీపీ వెంకన్న







శేరిలింగంపల్లి మార్చి 4 (విజన్ ఆంధ్ర): హెచ్సీటీ ప్రాజెక్టో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్లో చేపట్టిన జంక్షన్ల విస్తరణ పనులను బుధవారం సీసీపీ వెంకన్న అధికారులతో కలిసి పరిశీలించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఆదేశాల మేరకు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. పనులలో ఇబ్బందులు తలెత్తకుండా, ప్రయాణీకులు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా సూచించారు. జంక్షన్ల అభివృద్ధితో ఐటీ కారిడార్లో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోనున్నట్లు సీసీపీ వెంకన్న తెలిపారు. హెచ్సీటీ ప్రాజెక్టో భాగంగా ఖాజాగూడ, సైబరబాద్ కమిషనరేట్, ట్రిపుల్ ఐటీ జంక్షన్లలో విస్తరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పనులు జరుగుతున్న సమయంలో ప్రయాణీకులు సిబ్బందితో సహకరించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్యాంకుమార్, ప్రాజెక్ట్ ఈఈ నమ్య నాయక్, ఏసీపీ వెంకటరమణ, టీపీఎస్ అక్బర్, ప్రాజెక్ట్ ఏఈ రాజేష్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



నిర్మల్ మార్చ్, 04 (విజన్ ఆంధ్ర): కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌లో ఘనంగా హోలీ వేడుకలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 04 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్పీ కార్పొరేషన్ ఈడి మనోహర్, సంక్షేమ అధికారి మిల్కా, డిపిఓ రమేష్, డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఎల్డియం ఉత్పల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పిడి రాజు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టితో భూ సేకరణ వేగవంతం చేయాలి

## మంత్రులు ఉత్తమ్, సీతక్క, పొంగులేటి

ములుగు మార్చి 04 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బుధవారం మంత్రులు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర్ తో పాటు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, హాజరయ్యారు. ములుగు జిల్లాలో సాగునీటి పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ములుగు నియోజకవర్గ పరిధిలో 1,10,632 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అధికారులు వివరించారు. దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్ రామప్ప పాకాల లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు, పోట్లాపూర్ ఎత్తిపోతల, పాలేం వాగు ప్రాజెక్టు, మోడి కుంట వాగు, ఫ్లడ్ బ్యాంకులు తదితర పనుల స్థితిగతులపై మంత్రులు సమీక్షించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి పక్షం రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తామని, అన్ని ప్రక్రియలు పూర్తైతే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూములు కోల్పోయే రైతులకు అమోదయోగ్యమైన మంచి ప్యాకేజీ అందించి అన్ని విధాలుగా అండగా



ఉంటామని తెలిపారు. స్వయంగా మంత్రులే రైతుల వద్దకు వెళ్లి భూ సేకరణ ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం భూ సేకరణ, పరిహారం అంశాల్లో మొండిగా వ్యవహరించిందని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని పేర్కొన్నారు. రామప్ప లక్నవరం ఇంటర్ లింకింగ్ పనులకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి ములుగు రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణపై 15 రోజుల్లో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు విషయంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడ ముంపు బాధితులకు తగిన పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల కొనసాగింపులో ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ములుగు జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. ములుగు రెండో పంటకూ సాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యం-మంత్రి సీతక్క మాట్లాడుతూ మంత్రి సీతక్క తన ఛాంబర్‌లో ములుగు పరిధిలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన దిశానిర్దేశం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ములుగు తలాపున గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ, ఆ నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాగులో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగు తాగునీటి అవసరాలు తీర్చాలని ఆదేశాలు జారీ చేశారు.

# సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టేలా ప్రవర్తించవద్దు

**పెద్దమ్మతల్లి విగ్రహ ధ్వంసం పై గొడవలకు దారి తీసేలా ప్రవర్తించవద్దు.**

**ఇన్‌స్టాగ్రామ్ నందు రెచ్చగొట్టేలా పోస్టు చేసిన యువకుని కే పై బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, సెల్ఫోన్ స్వాధీనం.**

**బోథ్ సిఐ డి గురుస్వామి**

**(నిందితుని వివరాలు**

**జాదవ్ వినోద్ (28) ,తండ్రి ప్రకాష్,నివాసం : బోథ్.)**




బోథ్ ,మార్చి 04,( విజన్ ఆంధ్ర) 2 రోజుల క్రితం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ధ్వంసం ఘటనపై సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్ నందు అనుచిత వాక్యాలు చేసిన బోథ్ పట్టణానికి చెందిన యువకుడు జాదవ్ వినోద్ (28) పై బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ డి గురుస్వామి తెలిపారు. అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టేలా ప్రవర్తించినందుకుగాను బోథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి సెల్ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని బోథ్ సీఐ డి గురుస్వామి తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు. సోషల్ మీడియా నందు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు వ్యక్తులు వాట్సప్ నందు మరియు ఇన్‌స్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో ఇతరులను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారని, వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాలను గమనించేందుకు ప్రత్యేక బృందం ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. కొందరు వ్యక్తులు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ ఇరు వర్గాల మధ్య గొడవలకు దారి తీసేలా ప్రవర్తించినట్లయితే పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జిల్లాలో మార్చి 6 నుండి 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పె కలెక్టర్ రాజర్షిషా సమీక్ష

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 04 , (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ లతో కలిసి ఆయన ఈ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ 99 రోజుల కార్యక్రమం 10 ప్రధాన అంశాల ఆధారంగా సాగుతుందని, ప్రతి అంశానికి ఒక నోడల్ అధికారి పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్య డ్రైవ్ పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమం చేపట్టాలని, మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి



వినిపించాలని తెలిపారు. గ్రామ స్థాయి (ఏప్రిల్ 2), మండల స్థాయి (ఏప్రిల్ 16), నియోజకవర్గ స్థాయి (మే 2), జిల్లా స్థాయి (మే 22) రాష్ట్ర స్థాయిలో (జూన్ 2) ఐదు దశల్లో నిర్వహించబడుతుందన్నారు. రైతులకు సోలార్ కనెక్షన్ల ప్రయోజనాలు వివరించడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పరిశీలన, మహిళా శిశు సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, డిఆర్డీఓ రవీందర్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మాట నిలబెట్టుకున్న కాకులమర్రి దంపతులు

## సొంత ఖర్చుతో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం

ములుగు మార్చి 04 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఏటూరునాగారం: రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదర్శంగా నిలిచారు.సర్పంచ్ ఎన్నికల సమయంలో తాము గెలిచిన తర్వాత గ్రామంలోని రామాలయం వద్ద వెలసిన పుట్ట రూపంలో వెలసిన ఎల్లమ్మ తల్లికి గుడి కట్టిస్తామని వారు ప్రజలకు, అమ్మవారికి మాట ఇచ్చారు. ఆ మాటను తూచా తప్పకుండా పాటిస్తూ, నేడు ఆ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సర్పంచ్ దంపతులు ఘనంగా శంకుస్థాపన చేయించారు. సొంత ఖర్చుతో నిర్మాణం ఎవరిపైనా భారం పడకుండా, చందాల జోలికి వెళ్లకుండా.. వారే స్వయంగా ఒప్పుకున్న ప్రకారం తమ సొంత నిధులతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నారు.వాగ్దాన పాలన ఎన్నికల ప్రచారంలో మొక్కుకున్న విధంగానే, పదవిలోకి వచ్చిన తర్వాత ఆ దైవ కార్యాన్ని పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టారు. భక్తిశ్రద్ధలతో భూమి పూజ: రామాలయం వద్ద " పుట్ట రూపంలో వెలసిన" అమ్మవారికి భవ్యమైన ఆలయం నిర్మించాలని నిర్ణయించి, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు – శ్రీలత దంపతులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మేము అమ్మవారికి, ప్రజలకు ఒక మాట ఇచ్చాము. ఆ మాట ప్రకారం గుడి కట్టించే భాగ్యం మాకు కలగడం సంతోషంగా ఉంది. మా సొంత కృషితోనే ఈ ఆలయాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తాము" అని ధీమా వ్యక్తం చేశారు.లి ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, కొండాయి చిన్ని ( నరసయ్య ),



బాల్య రాజేష్, వెలకంటి శ్రీను, దాసరి కృష్ణ, సిసింద్రీ, జాడి రాజు, చిక్కుల విజయ్,దాసరి రాధాకృష్ణ,వెలకంటి వెంకటి మల్లు, దాసరి శ్రీమతి, ఇర్సువడ్ల సంతోష్, నాగరాజు, రాహుల్, గ్రామ పెద్దలు, భక్తులు, ఏటూరునాగారం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్పంచ్ దంపతులను అభినందించారు.

# తాగునీటి పరిష్కారానికై ప్రత్యేక చర్యలు

## 71.71 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులు

## అమృత్ స్కీం పథకం జలబాండగార నిర్మాణం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రానున్న మరో 50 ఏళ్ల తర్వాత కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదన్న దూరదృష్టతో అమృత్ –2 పథకం ద్వారా చేపట్టే జలబాండగారాల నిర్మాణం కోసం బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు రాజనగరం శివారులో స్థల పరిశీలన చేశారు. భవిష్యత్ కాలానికి పనికి వచ్చేలా నిర్మాణాలు ఉండాలని తాత్కాలిక ఆలోచనలు ఉండకూడదని దూర దృష్టితో ఆలోచన ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నాగవరంలో 5 లక్షల లీటర్ల సామర్థ్యాల జలబాండగారం రాజనగరం లో 6 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో జలబండగారం నిర్మించినట్లు వారు తెలిపారు. ఇందుకు సంబంధించి 71.71 కోట్లు ఖర్చు చేయునట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్



గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, నక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ మరియు ఇంజనీర్లు ఎమ్మార్వో రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి

## యుద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం

## విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్

న్యూఢిల్లీ,మార్చి4 : ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు. మోడీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

## ప్రిన్సిపాల్ డా. కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, మార్చి 4 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో 2026–27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోబోయే విద్యార్థులు కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్, విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద కళాశాల బోధన సిబ్బంది అడ్మిషన్ కరపత్రాలను పంపిణీ చేశారు. పరీక్షలు పూర్తి చేసి బయటకు వచ్చిన విద్యార్థులతో అధ్యాపకులు మాట్లాడి కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలపై వివరాలు తెలియజేశారు. కళాశాలలో బిఏ ఆనర్స్ మూడు సంవత్సరాల కోర్సుతో పాటు బిఏ సీబీసీఎస్ కాంబినేషన్లలో పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, ఎకనామిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా బీకాం కంప్యూటర్స్, బీకాం టాక్సేషన్, బీకాం బిఎఫ్ఎస్ఐ కోర్సులు, బీఎస్సీ ఎంపీసీ, ఎంపీసీఎస్, బీజెడ్సీ కోర్సులు కూడా విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు పీజీ స్థాయిలో మూడు కోర్సులు




కూడా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. కళాశాలలో చదివే విద్యార్థులకు బెల్లంపల్లి పట్టణంలో వసతి గృహ సదుపాయం కూడా కల్పించబడుతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోబోయే విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని, మరిన్ని వివరాలకు 9959269975 నంబరును సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

**త్వరలోనే వివరాలు బయటపెడతాం**

**జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్,మార్చి4 :యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు.

# ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం

## దాడిలో ధ్వంసం చేసినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటన

టెహ్రాన్,మార్చి4 : ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు.

2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

# ఆసత్య ప్రచారాలు మాని ప్రజల సంక్షేమానికై మంచి సలహాలు సూచనలు ఇవ్వండి


**ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క పేరు బదనాం చేసే ప్రయత్నాలు మానుకోండి..**
**వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు..**
**కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు చిటమట రఘు ఏటూరునాగారం.**



ములుగు మార్చి 04 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు ఒక ప్రకటనలో రఘు మాట్లాడుతూ కాల్వపల్లి ఆదివాసిలకు,ఫారెస్ట్ అధికారులకు మధ్య పోడు భూముల సంఘటన విషయంలో తాడ్వాయి మండలం కు సంబంధించిన ఫారెస్ట్ అధికారులు పరిధి కాదని ,వంది వంపుల సింగారం బీట్ కు వస్తుందని, మండలం భూపాలపల్లి కి రేంజ్ దూదేకులపల్లి వస్తుందని అక్కడ ఫారెస్ట్ అధికారులు అని అన్నారు. ప్రజలను,పత్రిక సోదరులను మీడియాలను తప్పుదోవ పట్టిస్తున్నారని లేనిది ఉన్నట్టుగా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రచారం చేస్తున్న తీరుపట్ల మండిపడ్డారు. దూదేకులపల్లి ఫారెస్ట్ అధికారుల తో మాట్లాడడం జరిగిందని పాత పోడు భూములను మేము ముట్టుకోవడం లేదని ప్రతి సంవత్సరం కొత్త చెట్లకు నిప్పు పెట్టి ముందుకు జరుగుతూ సాగు చేస్తున్నారని అన్నారు. ముందుగా అక్కడున్న సాగుచేస్తున్న పోడు రైతులను పిలిపించుకొని ఒక మీటింగ్ ఏర్పాటు చేసి కొత్త పోడు చేయవద్దని చెప్పాలని తెలిపారు.

ఒకేసారి మీరు అధికారులు యంత్రాలతో పోడు భూములకు పోవడంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు లేనిపోని తప్పుడు సందేహాలు సోషల్ మీడియాలో పెట్టి ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ గారు మీ పోడు భూములలో కుర్చీ వేసుకొని కూర్చుని పట్టాలిస్తానని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మీరు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రా అని ప్రశ్నించారు అప్పుడు మీరు ఇస్తే ఈ ఇబ్బందులు రాకపోవని, అదేవిధంగా హరితహారం పేరిట పోడు భూములలో మొక్కలు నాటినారని అలా రైతన్నల ఉసురు తాగిందని అన్నారు. ఇప్పటికైనా పూర్తి సమాచారం తెలుసుకుని మాట్లాడాలని బీ ఆర్ఎస్ పార్టీ నాయకులను కోరినారు.

## రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి.....




నేరడి గోండ : ఆదిలాబాద్ జిల్లా నేరడి గోండ మండలంలోని బుద్ధి కొండ గ్రామానికి చెందిన.లింగంపల్లి లక్ష్మణ్,తండ్రి శ్రీనివాస్, వయస్సు : 20 సంవలు, కులం: ఎస్.సి. మాదిగ,నివాసం బుద్ధికొండ, వృత్తి: శ్రీ చైతన్య ప్రైవేట్ ఆసుపత్రి నిర్మల్ లో కాంపౌండర్ పని చేస్తున్నాడు. ప్రతిరోజు ఇంటి నుండి నిర్మల్ వెళ్ళి వస్తుంటాడు. కాగా మంగళ వారం తేది 03.03.2026. రోజున కూడా రాత్రి సుమారు 11.30 నిమిషాల ప్రాంతం లో అతని యొక్క మోటార్ సైకిల్ బజాజ్ పల్సర్ దీ.చీూ TS.0.1. ER. 8176 ని తీసుకొని నిర్మల్ నైట్ డ్యూటికి వెళ్తానని... చెప్పి ఇంటి నుండి బయలు దేరగా మార్గ మధ్యలో టోల్ ప్లాజా దగ్గర రాగానే సమయం అందాజ రాత్రి 11.45 గంటలకు తన మోటార్సైడిలోని అతివేగంగా నడుపుకుంటూ వెళ్ళి అదుపు తప్పి క్రింద పడి ముఖానికి తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మరణించినాడని... హైవే అంబులెన్స్ వారి ద్వారా మాకు తెలియగా మృతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదికి తరలించి పోస్ట్ మార్టం భద్రపరిచినట్లు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నేరడి గోండ ఎస్. ఐ. ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

# రీసర్వే పనులను చురుగ్గా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మార్చి 4 : (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను జిల్లాలో ప్రణాళిక ప్రకారం చురుగ్గా చేపట్టాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మీతో కలిసి. భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా రెవెన్యూ క్లినిక్స్, పిజిఆర్ఎస్, మ్యుటేషన్స్ (ఉత్పరివర్తనలు)రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు.జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లాలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో విసి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న రీసర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్ లో భాగంగా సేల్, సబ్ డివిజన్, జాయింట్ ఎల్పిఎం తదితర వ్యక్తిగత వివరాలలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ఈ రీసర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.అలాగే భూ సమస్యలపై పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అందే అర్జీల పట్ల.సదరు అర్జీ ప్రాథమిక పరిశీలన దశలో ఉన్నట్టు సమాచారం అర్జీదారులకు అందించడం బాధ్యతగా చేపట్టాలన్నారు. ఈ విసి కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఈడి శాంతరాజు, సంబందిత సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కనుకుంట్ల వంశస్తులచే ఊరేగింపుగా స్వామివారి పాదరక్షలు..

### గజవాహన ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు కనుకుంట్ల దేవేందర్ రావు..



రేగొండ, విజన్ ఆంధ్ర మార్చి 4: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా నేడు (గురువారం) జోగయ్యపల్లె గ్రామానికి చెందిన కనుకుంట్ల వంశస్థుల వారసుల గజవాహన ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి గరుడ సేవ,పల్లకి సేవ,పాదరక్షకుల ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు కనుకుంట్ల దేవేందర్ రావు, కనుకుంట్ల లక్ష్మీనరసింహారావు తెలిపారు. గత రెండు దశాబ్దాల నుంచి కోటంచ ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల జాతరకు ముందు గరుడసేవ,పల్లకి సేవ, పాదరక్షలు జోగేపల్లె గ్రామంలోని కనుకుంట్ల వంశస్తుల ఇంటికి ముందు రోజు సాయంత్రం ఆలయం నుంచి తీసుకెళ్తారు. వారి వంశస్తుల ఇంటిలో ప్రత్యేక పూజలు అనంతరం తిరిగి అనంతరం డోలోత్సవం, మంగళ హారతి,ఆరగింపు సేవ, రంగు నీళ్లు చల్లుకోవడం వంటి కార్యక్రమాలతో పాటు కనుకుంట్ల వంశస్థులు ఒకే రకమైన డ్రెస్ కోడ్ ధరించి మేళతాళాలు కోలాటాల మధ్యన వారి ఊరేగింపుగా భక్తులతో వారసులు కనుకుంట్ల దేవేందర్ రావు, సంతోష్ రావు, విజేందర్ రావు, జోగేంద్ర రావు, లక్ష్మీకాంతరావులతో ఉత్సాహమూర్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని గజవాహనంపై శ్రీ మహాలక్ష్మి దేవిని వేరువేరుగా మరో గజవాహనంపై భారీ ఊరేగింపుగా ఆలయానికి సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందని నిర్వాహకులు దేవేందర్ రావుల సోదరులు పేర్కొన్నారు. గజవాహనంపై కనుకుంట్ల వారసులు ఊరేగింపుగా తీసుకోవస్తున్న మాతృమూర్తుల ఊరేగింపుకు భక్తులు పులకరించుపోవడంతోపాటు, యువకుల డాన్సులు, డిజె డాన్సులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

## కలెక్టర్ చౌక్ లో చలివేంద్రం ఏర్పాటు చేసిన లయన్స్ గ్రూప్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 04, (విజన్ ఆంధ్ర) లయన్స్ గ్రూపు అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనకు తెలిసిందే అయితే ఈ సమ్మర్ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని ప్రజలు దాహార్తిని తీర్చడానికి లయన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో అదిలాబాదులోని కలెక్టర్ చౌక్ లో చలివేంద్రం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు అలాగే తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు సోయం విక్రమ్, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ , అదిలాబాద్ ఏడవ వాడు కౌన్సిలర్ దుమ్మని రాము , ఖానాపూర్ కౌన్సిలర్ గజ్జల విజయ్, ఆదివాసి నాయకులు కాత్లే బుచ్చన్న చాకటి చంద్రకాంత్ , ఈ కార్యక్రమం లో లయన్ గ్రూప్ అధ్యక్షుడు



లింగంపల్లి శశికాంత్ , నాతరి ప్రవీణ్, సాయి, గణేష్, బాపు రావు, అశోక్, సురేష్, చరణ్, కిరణ్ , అఖిల్, ప్రదీప్, మల్లేష్, హరీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకు ఉద్యోగం సాధించిన యువకుడు

పెన్ పహాడ్, మార్చి 4 ( విజన్ ఆంధ్ర): తండ్రి వ్యవసాయ కూలీ, కొడుకుని కష్టపడి చదివించి ఉన్నత ఉద్యోగంలో చూడాలనుకున్నాడు. తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో శ్రమించి ఉద్యోగం సాధించిన మండల పరిధిలోని సింగరెడ్డి పాలెం గ్రామానికి చెందిన పేర్ల మహేష్ యాదవ్ ఇటీవల విడుదల చేసిన బ్యాంకింగ్ ఐబీపీఎస్ సెలక్షన్లలో తన ప్రతిభను చాటి జనరల్ కోటాలో ఐబీపీఎస్సీలో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ గా ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు పేర్ల లింగయ్య– రేణుక వ్యవసాయ ఆధారిత కుటుంబం. వీరు వ్యవసాయం చేస్తూ తన కుమారుని కష్టపడి చదివించారు. తన తండ్రి కుమారుడు మహేష్ చదువు కొరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 40 కిలోమీటర్ల వరకు ప్రతిరోజు పాఠశాలలో పంపించడం మళ్ళీ తీసుకొని రావడం. తన చదువు కొరకు ఎంతో కష్టపడ్డ తన తండ్రికి తాను ఉద్యోగం సాధించి తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలి అనుకొని. ఎంతో కష్టపడి చదివి జనరల్ కేటగిరీలో ఉద్యోగం సాధించాడు. గ్రామస్తులు,



స్నేహితులు, బంధువులు పేర్ల మహేష్ ని ఘనంగా శాలువాతో అభినందించారు.

## ములుగు మున్సిపాలిటీలో కమిషనర్ చైర్మన్ ఇష్టారాజ్యం

**అభివృద్ధి పనులలో వివక్ష**
**ఎలాంటి కౌన్సిల్ సమావేశాలు జరగకుండానే**
**నిధుల దుర్వినియోగం**

ములుగు మార్చి 04 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): నూతనంగా కొలువుతీరిన ములుగు మున్సిపాలిటీ లో పాలకవర్గం యొక్క సమావేశం నిర్వహించకుండా, పాలకవర్గములో నీ కౌన్సిలర్ల కౌన్సిల్ నందు ఎలాంటి చర్చ జరగకుండానే 10 లక్షల 48 వేల రూపాయలను తీసి ఖర్చు చేయడంపై నేడు ఆయా కౌన్సిలర్లు కమిషనర్ రమేష్ ను ప్రశ్నించడం జరిగింది. దీనికి గాను విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కమిషనర్ మున్సిపల్ కార్యాలయం నుండి పారిపోవడం జరిగింది. ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన 20 మంది కౌన్సిలర్లకు అధికారికంగా కమిషనర్ ప్రతి మాసం సమావేశం నిర్వహించి అందులో చర్చా విషయాల పైన సమగ్ర చర్చ ను జరిపి ఏకగ్రీవమైన విషయాల ద్వారా నిలువ ఉన్న 55 కోట్ల మూల నిధిని నిజాయితీగా అభివృద్ధి కొరకు ఖర్చు చేయాలని ప్రతిపక్ష కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ప్రతి కౌన్సిలర్ కు అందుబాటులో ఉండి ఫోన్ ఎత్తి సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేయాల్సి ఉండగా, రాజకీయ పార్టీల



పేరు ప్రస్తావించి అటు దిశగా పని చేయవద్దు అని చెప్పడం దిగ్భ్రాంతి కరమైన చర్యగా భావిస్తున్నాము. ఇప్పటికైనా కమిషనర్ ములుగు మునిసిపాలిటీ లో ఉన్న 15వేల మందికి పైన ఉన్న ప్రజలకు సేవలు చేసే దిశగా పనిచేయాలని, పార్టీల పేరు ప్రస్తావించి వార్డులలో అభివృద్ధి కొంటుపడే విధంగా అడ్డుకోకూడదని కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు. ఇందులో కౌన్సిలర్లు గోనెల భరత్, కోయిల లక్ష్మి, బైకాని సునీత ఓదెలు, రేసోజు పద్మ వేణుగోపాల చారి, బైకాని అనూష సాగర్, గంద్రకోట వాణికుమార్ లు పాల్గొన్నారు.

# ఇరాన్ నేతగాఖమేనీ కుమారుడు ముజ్తబా?

**అధికార మార్పిడి జరిగిందని ప్రచారం**
**అధికారికంగా వెల్లడించడమే తరువాయి**

టెహ్రాన్,మార్చి4 : అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హొస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లవీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా ÷–లకెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు. 1980ల్లో జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది. ఇందులో సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్‌జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్‌లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఆయనకు పెట్టుబడులు ఉన్నాయట. స్విస్ బ్యాంకు ఖాతాల్లో పెద్దఎత్తున డిపాజిట్లతో పాటు.. బ్రిటన్‌లో 138 మిలియన్ డాలర్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీ ఆయన పేరు మీద ఉన్నట్లు సమాచారం. ఇరాన్ సంప్రదాయ వాద రాజకీయ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రాను ముజ్తబా 2004లో వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. వీరి కుటుంబం గురించి బయటి ప్రపంచానికి పెద్దగా తెలియదు. అయితే, ఇటీవల ఇజ్రాయెల్–అమెరికా జరిపిన సంయుక్త దాడుల్లో ముజ్తబా భార్య మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం లేదు.

## ప్రమాదాల నివారణకు ఇనుప కంచె ఏర్పాటు

కల్లూరు, మార్చి 04(విజన్ ఆంధ్ర ): పట్టణం లోని లోని నాగార్జునసాగర్ కాల్వ పక్కన ఉన్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ వెళ్లే దారిలో కాలువ వైపు ప్రమాదాల నివారణకు ఇను పకంచె ఏర్పాటు చేశారు. సాగర్ కాల్వ పక్కన ఉంటున్న డబుల్ బెడ్రూం వాసులు రాత్రి సమయా ల్లో రాకపోకలు చేసేందుకు కాల్వ పక్కన ఉన్న దారి ప్రమాదకరంగా మారిందని, కాల్వ పక్కన రక్షణ ఏర్పాటుచేయాలని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులను కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ అభ్యర్థులు రక్షణ చర్యలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రధాన రహదారి నుండి డబుల్ బెడ్రూంల వరకు ఇనుప కంచె (మెస్)ను చౌదరి బాబు సహకారంతో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ మెస్ ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్. అనంతరం మున్సిపాలిటీ లోని యన్ యస్ పి క్రాస్ రోడ్డు నందు గల చౌదరి భోజన హోటల్ అధినేత చౌదరి బాబు ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి లతో పాటుగా కౌన్సిలర్స్ లను ఘనంగా శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, నూతన కౌన్సిలర్లు,పట్టణం,మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఉపేందర్

## చార్జ్ తీసుకున్న అనంతరం జిల్లా ఎస్ పి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఐ

ములుగు మార్చి 04 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సై యు. ఉపేందర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి విధుల స్వీకరణను తెలియజేస్తు మొక్కను అందించారు. ఎస్ ఐ ఉపేందర్ 2012 బ్యాచ్‌లో ఎస్సై గా తన తొలి పోస్టింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు. అనంతరం ముత్తారం, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, జైపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇటీవల రామగుండం టాస్క్ ఫోర్స్‌లో సేవలందించారు. విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన ఆయనను ములుగు పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థంగా పనిచేయాలని సూచించారు. జిల్లా ప్రజలతో సమన్వయం పాటిస్తూ నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటానని, పోలీస్–ప్రజల మధ్య విశ్వాసాన్ని నమ్మకాన్ని మరింత బలోపేతం అయ్యేలా విధులు నిర్వహిస్తానని ఉపేందర్ తెలిపారు.



## జర్నలిస్టుల చలో విజయవాడ : సమస్యలపై భారీగా ర్యాలీ

విజయవాడ,మార్చి4 : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎపిబిజెఎ) సంయుక్త ఆధ్వర్యాన 'జర్నలిస్టుల చలో విజయవాడ' కార్యక్రమంలో భాగంగా బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా ర్యాలీగా ప్రారంభమై విజయవాడలోని రాఘవయ్య పార్కు నుండి బందరులాకులు, పాతబస్టాండ్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు సాగారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకానికి తోడుగా ప్రతి ఆరు నెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై అధ్యయనానికి మీడియా కమిషన్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు హైపవర్ కమిటీలను, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని కొనసాగించాలని కోరారు. ర్యాలీ అనంతరం కళాక్షేత్రంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సభలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, మార్చి -04 ( విజన్ ఆంధ్ర): సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి రైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 4 (విజన్ ఆంధ్ర): యూత్ కాంగ్రెస్ నాయకుడు నర్సింహ యాదవ్‌పై నమోదు చేసిన కేసు నేపథ్యంలో కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజు పరామర్శించారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నర్సింహ యాదవ్ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన AI Impact Summit 2026 కార్యక్రమం సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో, బీజేపీ ప్రభుత్వం ఆయనపై కేసు నమోదు చేయడం పట్ల కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజు నర్సింహ యాదవ్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మండల అధ్యక్షులు బుర్ల వెంకటయ్య, టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మీనాజ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్,

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

### జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరిక

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 04 మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం నిర్వహించనున్న 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ,ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, కార్యక్రమం అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులనుహెచ్చరించారు. కార్యక్రమ అమలులో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యే విధంగా రూపొందించిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి శాఖ అధికారికి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజులపాటు చేపట్టనున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతోపనిచేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుండి



జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

రోజువారీగా నిర్వహించే కార్యక్రమాలపై అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం, పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతిపై నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నమూనాగా నిలిపేలా సమష్టి కృషి చేయాలనికలెక్టర్పిలుపునిచ్చారు. కార్యక్రమ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని మరోసారి స్పష్టం చేశారు. రోజువారీగా నిర్వహించే కార్యక్రమాలపై కలెక్టర్ శాఖల వారీగా అధికారులకు వివరించారు. కార్యాలయాలకు అధికారుల సమయపాలన పాటించి హాజరుకావాలని హాజరుకాని సిబ్బందిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈసమావేశంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు పాయింట్ ప్రారంభించిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని



ములుగు మార్చి 04 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో రంగారావు పల్లి గ్రామంలో నీటి సమస్య ఉన్నందున బోరులు వేపిస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క హామీ మేరకు ఎన్నికలు జరిగిన నెల రోజుల్లోనే బోర్లు వేపిస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క కు గ్రామస్థుల తరపున నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పావని నిరంజన్ చారీ బోరు పాయింట్ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి మంత్రి సీతక్క రంగారావు పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి ప్రత్యేక దృష్టి పెట్టారని గ్రామంలోని 4 వార్డుల్లో ఇచ్చిన ప్రతి పని చేస్తున్నామని రానున్న రోజుల్లో రంగారావు పల్లి గ్రామంలో మరింత అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివ,రవి, రూప్ సింగ్, అజ్మీర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేయండి

### - సంతోష్ పై దాడి చేసిన ముస్లిం యువకులకు రిమాండ్
### - చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు
### - డీఎస్పి వెంకటేశ్వర్లు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 4 (విజన్ ఆంధ్ర): సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడితే వాటిపై పోలీసులకు అభ్యంతరం ఉన్న వ్యక్తులు ఫిర్యాదు చేయాలని నేరుగా చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని మహబూబ్నగర్ డీఎస్పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గత సోమవారం మహబూబ్నగర్ పట్టణంలో సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన యువకుడి పై దాడి చేసిన యువకులను 9 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో ఉండాలని, శాంతి భద్రతలకు సహకారం అందించాలని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే వివాహస్పద పోస్టులపై సమాచారం ఇస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరు కూడా సోషల్ మీడియాలో వివాదాస్పదమైన అంశాలు ఫోటోలు షేర్ చేయరాదని కోరారు. మతపరమైన పోస్టులు ఏవైనా వస్తే వాటిని వివాదాస్పదం చేయకుండా చట్టం పరంగా చర్యలు తీసుకునేందుకు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భౌతిక దాడులకు పూనుకోవద్దని ఇలా వివరిస్తే పోలీస్ చూస్తూ ఊరుకోదు అన్నారు. అందుకోసం మహబూబ్నగర్ పట్టణంలో పోలీస్ పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సునీతమైన అంశాలను పరిశీలించేందుకు మఫ్టీలో పోలీసులు కూడా సంచరిస్తారని తెలిపారు. ప్రజలంతా శాంతియుత వాతావరణం లో జీవనం సాగించాలని అందుకు అన్ని వర్గాల ప్రజలు సమన్వయం దాటిస్తూ జీవితం సాగించాలని సూచించారు.

## లైన్మెన్ దినోత్సవం సందర్భంగా విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం



బెల్లంపల్లి మార్చి 04 (విజన్ ఆంధ్ర ): బెల్లంపల్లి సెక్షన్‌లో పనిచేస్తున్న ఒ &ఏమ్ స్టాఫ్, ఆర్టిజన్‌లు, అన్మాన్డ్ వర్కర్స్ అందరికీ లైన్మెన్ దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ, డి, ఏ కాటం శ్రీనివాస్, బెల్లంపల్లి టౌన్ సబ్ ఇంజనీర్ కె. మౌనిక ల చేతుల మీదుగా సిబ్బందికి శాలువాలు కప్పి, సత్కారం చేశారు. ప్రతి రోజూ వర్షం, ఎండ తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్‌లు ఇతర సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ,డి, ఏ,కాటం శ్రీనివాస్ సర్, సబ్ ఇంజనీర్ కె. మౌనిక, బెల్లంపల్లి టౌన్ సెక్షన్‌కు చెందిన విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు






# అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్

### – డీఎస్పీ వెంకటేశ్వర్లు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 4 (విజన్ ఆంధ్ర ): జల్సాలు, ఈజీ మనికి అలవాటు పడి చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ దొంగల ముఠాను జడ్చర్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 27న జడ్చర్ల మున్సిపాలిటీలోని కృష్ణారెడ్డి కాలనీలో కిరాణా జనరల్ స్టోర్ వద్ద వాటర్ బాటిల్ కొరకై వెళ్లి మహిళా మెడల నుంచి రెండు తులాల పుస్తెల తాడు లాక్కొని చైన్స్ స్నాచింగ్ కు పాల్పడ్డ ఘటనలో పట్టణ కే కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై మల్లేష్ స్పాట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి వాహనాలను తనిఖీలు చేస్తుండగా ముగ్గురు ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్నమయ్య జిల్లా ఎటిగడ్డపల్లి గ్రామానికి చెందిన రాచూరి హరికృష్ణ 26 మదనపల్లికి చెందిన, షేక్ ఇసాక్, 22 మూడే లక్ష్మణ్ నాయక్,33 లు గా గుర్తించారు. తీర్చడానికి దొంగతనాల బాట పట్టారని డీఎస్పీ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 16న కర్నూలులో బైక్ దొంగిలించి గోనెగండ్లలో ఒక మహిళ మెడలో నుండి రెండు తులాల బంగారు గొలుసులు లాక్కొనివెళ్లారని ఫిబ్రవరి 25న ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో యూనికాన్ బైక్ దొంగతనం చేశారని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 27న జడ్చర్ల కృష్ణారెడ్డి నగర్ కాలనీలో టైలర్ షాప్ లో ఉన్న మహిళను నీళ్ల బాటిల్ అడిగే ఆమె మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నారని డీఎస్పీ తెలిపారు. నిందితుల్లో రాసూరి హరికృష్ణ ముఠాకు నాయకత్వం వహిస్తున్నాడని ఇతడిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయితో పాటు దొంగతన కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల నుంచి నాలుగు తులాల బంగారు నగలు ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. తక్కువ సమయంలో జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై మల్లేష్, కానిస్టేబుల్ విష్ణు, మన్సూర్, నరసింహ, ఈ కేసును చాకచక్యంగా చేయించారని అభినందించారు. తమ విలువైన బంగారు నగలను జాగ్రత్తగా దాచుకోవడంతో పాటు అపరిచిత వ్యక్తులు దగ్గరికీ వస్తే వారి వద్ద నుంచి దూరంగా ఉండాలని ఎవరికైనా అనుమానం వస్తే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
### - జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బి.సి బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 4 (విజన్ ఆంధ్ర): విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మెనూ పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న ప్రభుత్వ బి.సి. బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతిగృహంలో భోజనం మెనూ ప్రకారం అందించాలని, అలాగే వసతిగృహంలో పరిశుభ్రతను పాటించాలని అధికారులకు సూచించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ వసతి గృహంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, డార్మిటరీ గదులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి డైట్ ప్రకారం రుచికరమైన, పోషకాహారం అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్య, గదుల సంఖ్య, విద్యార్థులు ఎలా చదువుతున్నారు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, ప్రస్తుతం వసతి గృహంలో సుమారు 250 మంది బాలికలు నివసిస్తున్నామని, అయితే డార్మిటరీ గదులు తగినంతగా లేవని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పంచాయతీ రాజ్ ఈ ఈ కి పరిశీలించేందుకు తగు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని, తాగునీటిలో పి.పి.ఎం శాతాన్ని తరచూ పరీక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. టెన్త్ క్లాస్ చదువుతున్న ఒక విద్యార్థిని మాట్లాడుతూ, తాము మార్కెట్ రోడ్ పాఠశాలలో చదువుతున్నామని, తెలుగు, హిందీ, బయో సైన్స్ ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. ఈ విషయంపై కూడా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. అదనంగా, వసతి గృహంలోని బోర్‌వెల్ మరమ్మతులు, సీసీ కెమెరాల వ్యవస్థ, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై కూడా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, డైట్ మెనూను కచ్చితంగా అమలు చేయాలని, సమయపాలన పాటించాలని, వసతి గృహంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.